News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :279 | ఖమ్మం | గురువారం నవంబర్ 20, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## రెండు విడతలుగా ఇందిరమ్మ చీరలు

మార్చి 1 నుంచి 8వ తేదీ వరకు పట్టణ ప్రాంతాల్లో..
మహిళా మంత్రులు, మహిళా ఎమ్మెల్యేలు ఇందిరమ్మ చీరలు కట్టుకొని బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలె
ఇందిరమ్మ జయంతి ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి

వివరాలు 2లో..

**ప్రతి ఆడబిడ్డకూ అందిస్తం**

**డిసెంబర్ 9 వరకు గ్రామీణ ప్రాంతాల్లో తొలి విడుత**

హైదరాబాద్: మాజీ ప్రధాని, దివంగత ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా.. నెక్లెస్ రోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నివాళి అర్పించారు. పరిపాలనలో ఇందిరా గాంధీ ఒక రోల్ మోడల్ అని ఆయన కొనియాడారు. బలహీన వర్గాలకు ఇందిరమ్మ పాలన సువర్ణ అధ్యాయమని సీఎం రేవంత్ చెప్పారు.

## మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ.. హైదరాబాద్‌కు కేంద్ర మంత్రి శుభవార్త

- హైదరాబాద్ మెట్రో విస్తరణకు కేంద్రం, రాష్ట్రం 50:50 వాటా
- నగరంలో అదనంగా 160 కి.మీ. మెట్రో లైన్ల నిర్మాణంపై ప్రతిపాదనలు
- విశాఖ, విజయవాడ మెట్రో ప్రాజెక్టులను పరిశీలిస్తున్నామన్న కేంద్రం
- మూసీ నది అభివృద్ధికి అమృత్ పథకం కింద నిధులు
- అమరావతి అభివృద్ధికి సహకారం అందిస్తామని హామీ

వివరాలు 2లో..



## సొంత పార్టీ నేతల వల్లే.. జూబ్లీహిల్స్ ఓడిపోయాం




- కాంగ్రెస్ కోవర్టులుగా పనిచేశారు
- స్థానిక, జిల్లాల నుంచి వచ్చిన నేతల మధ్య సమన్వయమూ కారణమే
- కాంగ్రెస్ పోల్ మేనేజ్మెంట్ ఎదుర్కోవడం కష్టమైంది
- స్థానిక బీఆర్ఎస్ నేతలెవరూ ఎలక్షన్ ను పట్టించుకోలే
- ఓటమిపై కార్యకర్తల అభిప్రాయాలు
- సేకరించిన మాజీ మంత్రి కేటీఆర్
- తండ్రి చనిపోయినా హరీశ్ గెలుపుకోసం యత్నించారన్న కేటీఆర్
- జీహెచ్ఎంసీ ఎన్నికలకు సిద్ధమవుదామన్న హరీశ్ రావు

వివరాలు 2లో..

## మారేడుమిల్లిలో మరో ఎన్‌కౌంటర్

- ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోయిస్టుల మృతి
- మృతుల్లో ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు టెక్ శంకర్
- నంబాల కేశవరావు వద్ద గార్డ్‌గా పనిచేసిన జ్యోతి కూడా
- మరో ఐదుగురు జగరగొండ ఏరియా కమిటీ సభ్యులు
- టెక్ శంకర్ మినహా ఆరుగురు ఛత్తీస్‌గఢ్ వారే
- మంగళవారం ఎదురుకాల్పుల నుంచి తప్పించుకుని బుధవారం చిక్కిన బృందం





మావోయిస్టు పార్టీకి దెబ్బ మీద దెబ్బ తగులుతూనే ఉంది. ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి మద్వి హిడ్మా, ఆయన భార్య మడకం రాజేతో పాటు మరో నలుగురు కమాండర్లు మంగళవారం అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందారు. 24 గంటలు కూడా గడవకముందే బుధవారం ఉదయం ఆ ప్రాంతం మరోసారి తుపాకుల మోతతో దద్దరిల్లింది. మంగళవారం తప్పించుకున్న బృందంలోని ఏడుగురు మావోయిస్టులు బుధవారం జరిగిన ఎదురుకాల్పుల్లో ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు, మావోయిస్టు పార్టీ టెక్నికల్ టీమ్‌కు ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్న కీలక నేత మెట్టూరు జోగారావు ఎలియాస్ టెక్ శంకర్ (51) ఉన్నారు. మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ ఈ ఏడాది మే నెలలో జరిగిన

వివరాలు 2లో..

## తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అరెస్టు



- సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ నిరసన
- సింగరేణి భవన్ ఎదుట ఆందోళనకు దిగిన కవిత
- కవితను అరెస్టు చేసి నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించిన పోలీసులు

వివరాలు 2లో..

## పార్టీ కార్యకర్తలకు బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు హెచ్చరిక

- ఇష్టారీతిన కామెంట్ చేస్తే సస్పెండ్ చేస్తామన్న రామచందర్ రావు
- బీజేపీపై ఎవరు పోస్టులు పెట్టినా కౌంటర్ ఇవ్వాలని సూచన
- బీజేపీపై తప్పుడు పోస్టులు పెడితే కేసులు పెడతామని హెచ్చరిక



పార్టీ కార్యకర్తలు ఇకపై ఇష్టారీతిన వ్యాఖ్యలు చేస్తే సస్పెండ్ చేస్తామని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు హెచ్చరించారు. హైదరాబాద్ నగరంలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో లీగల్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సామాజిక మాధ్యమాల్లో బీజేపీపై ఇతర పార్టీలు ఎవరు పోస్టులు పెట్టినా ప్రతి కార్యకర్త కౌంటర్ ఇవ్వాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు నకిలీ ఖాతాలతో బీజేపీ మీద పోస్టులు పెడుతున్నాయని ఆయన అన్నారు. తమపై తప్పుడు వార్త రాసిన పత్రికపై రూ. 5 కోట్ల పరువు నష్టం దావా వేశామని అన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తల మీద ఇష్టారీతిన పోస్టులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. బీజేపీపై తప్పుడు పోస్టులు పెడితే కేసులు పెడతామని హెచ్చరించారు. బీజేపీ చిల్లర రాజకీయాలకు భయపడదని ఆయన అన్నారు.

## ఏబీసీ న్యూస్ లైసెన్సును రద్దు చేస్తా



న్యూయార్క్: సౌదీ యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్‌తో కలిసి మంగళవారం శ్వేతసౌధంలో ఏర్పాటు చేసిన సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఏబీసీ న్యూస్ విలేకరి మేరీ బ్రూస్‌పై అగ్గిమీద గుగ్గిలమయ్యారు. సంస్థ లైసెన్సును రద్దు చేస్తానని హెచ్చరించారు. ఆమె ఓ ఉగ్ర జర్నలిస్టు అని ధ్వజమెత్తారు. మీడియా సమావేశంలో నేతలిద్దరినీ ఏబీసీ న్యూస్ చీఫ్ కరస్పాండెంట్ అయిన మేరీ బ్రూక్ 3 ప్రశ్నలు అడిగారు. ట్రంప్‌ను ఉద్దేశించి.. 'అధ్యక్షుడిగా ఉన్నప్పుడు.. సౌదీ అరేబియాలో మీ కుటుంబం వ్యాపారం చేయడం సమంజసమేనా..'

వివరాలు 2లో..

## బీహార్ ఎన్డీయే శాసనసభాపక్ష నేతగా నితీశ్ కుమార్ ఖరారు

- నితీశ్‌ను కూటమి నేతగా ఎన్నుకున్న ఎమ్మెల్యేలు
- పాట్నాలోని గాంధీ మైదానంలో రేపు ప్రమాణ స్వీకారం చేయనున్న నితీశ్
- బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 200కు పైగా స్థానాలు గెలిచిన ఎన్డీయే కూటమి

వివరాలు 2లో..



# రెండు విడతలుగా ఇందిరమ్మ చీరలు

మొదటి పేజీ తరువాయి
భూ సంస్కరణలతో పేదలకు భూ పంపిణీ చేశారని గుర్తుచేశారు. పాకిస్తాన్?ను విడగొట్టి బంగ్లాదేశ్?ను ఏర్పాటు చేశారని, ప్రపంచ దేశాల బెదిరింపులకు ఇందిరమ్మ భయపడలేదని సీఎం రేవంత్ తెలిపారు. ఇందిరా గాంధీ స్ఫూర్తితో రాష్ట్రంలో ప్రజా పాలన చేస్తున్నామని, మహిళలకు స్థానిక సంస్థల్లో ప్రాతినిథ్యం ఇస్తున్నామని సీఎం చెప్పారు. వెయ్యి ఆర్టీసీ బస్సులకు మహిళలను ఓనర్లను చేశామని గుర్తుచేశారు. ఇందిరా గాంధీ పాలన దేశానికి దిక్సూచి అని సీఎం రేవంత్ కొనియాడారు.

వైఎస్ఆర్ హయంలో 25 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టించారని, డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని చెప్పి బీఆర్ఎస్ మోసం చేసిందని సీఎం విమర్శించారు. రాష్ట్రంలో 4 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నామని, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మహిళలను భాగస్వామ్యులను చేస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు. 65 లక్షల చీరలను గ్రామీణ ప్రాంతాల ప్రజలకు పంపిణీ చేస్తామని, డిసెంబర్ 9 వరకూ ఇంటింటికీ చీరల పంపిణీ కొనసాగిస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మార్చి ఫస్ట్ నుంచి 8 వరకూ రెండో విడతలో చీరల పంపిణీ ఉంటుందని, రెండో విడతలో 35 లక్షల చీరలను పట్టణాల్లో పంపిణీ చేస్తామని సీఎం రేవంత్ తెలిపారు.

# సొంత పార్టీ నేతల వల్లే.. జూబ్లీహిల్స్ ఓడిపోయాం

సొంత పార్టీలోని కొందరి తీరు వల్లే జూబ్లీహిల్స్ లో ఓటమి పాలయ్యామని, కొందరు కాంగ్రెస్ కోవర్టులుగా పనిచేశారని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు కొందరు కార్యకర్తలు చెప్పారు. తెలంగాణ భవన్ లో జూబ్లీహిల్స్ ఓటమిపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు కార్యకర్తలు ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్ట తెలిసింది. స్థానిక నేతలు, జిల్లాల నుంచి వచ్చిన బీఆర్ఎస్ నేతల మధ్య సమన్వయ లోపం కూడా ఓటమికి కారణమని చెప్పినట్టు సమాచారం. స్థానిక జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ నేతలు బైపోల్స్ ను పెద్దగా పట్టించుకోలేదని చెప్పారు. నియోజకవర్గంలో ద్వితీయ శ్రేణి నేతలు కరువయ్యారని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పోల్ మేనేజ్మెంట్ ను ఎదుర్కోలేకపోవటం కూడా ఓటమికి కారణమని చెప్పుకొచ్చారు.

మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ లో కుట్ర పూరితంగా దొంగ ఓట్లు రాయించి అక్రమాలకు పాల్పడ్డారని అన్నారు. తండ్రి చనిపోయినా కూడా హరీశ్ రావు ఒక్క నిమిషం కూడా వృధా చేయకుండా పార్టీ కోసం పనిచేశారని ప్రశంసలు కురిపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయిన వెంటనే బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడతామని చెప్పారు. ఆ తర్వాత సంస్థాగత నిర్మాణం చేపడతామని అన్నారు. బూత్ ల వారీగా పటిష్టంగా కమిటీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. ఎంత అధికార దుర్వినియోగానికి పాల్పడి గెలిచారో రేవంత్ రెడ్డి అంతరాత్మకు తెలుసన్నారు.

జీహెచ్ఎంసీ, ఇతర ఎన్నికలకు సిద్దంగా ఉండామని పిలుపునిచ్చారు. అందరమూ కలిసి కేసీఆర్ ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని అన్నారు. సమావేశంలో జూబ్లీహిల్స్ అభ్యర్థి మాగంటి సునీత, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ.. హైదరాబాద్‌కు కేంద్ర మంత్రి శుభవార్త

ం:భాగ్యనగర మెట్రో రైల్ విస్తరణ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరిసగం ఖర్చును భరించుకోవాలని యోచిస్తున్నట్టు కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ తెలిపారు. హైదరాబాద్‌లో అదనంగా 160 కిలోమీటర్ల మేర మెట్రో లైన్లను నిర్మించేందుకు తెలంగాణ ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు అందినట్లు ఆయన వెల్లడించారు.

మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన దక్షిణాది రాష్ట్రాల పట్టణాభివృద్ధి మంత్రులు, అధికారుల ప్రాంతీయ సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం తెలంగాణ ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, ఏపీ పురపాలక శాఖ మంత్రి నారాయణతో కలిసి ఖట్టర్ విలేకరులతో మాట్లాడారు. "మెట్రో విస్తరణ ప్రతిపాదనల సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నాం. ఏ లైన్లకు ఆమోదం తెలపాలనే దానిపై మార్చి నాటికి కేంద్రం నిర్ణయం తీసుకుంటుంది" అని ఖట్టర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం ఎల్ అండ్ టీ భాగస్వామ్యంతో ఉన్న హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం టేకోవర్ చేసేందుకు ప్రాథమికంగా అంగీకారానికి వచ్చిన నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో మెట్రోను విస్తరించడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన అన్నారు.

**విశాఖ, విజయవాడ మెట్రోలు, అమరావతి అభివృద్ధి**

ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో కూడా మెట్రో ప్రాజెక్టులకు డిమాండ్ ఉందని మనోహర్ లాల్ ఖట్టర్ తెలిపారు. ఆ ప్రతిపాదనలను కూడా పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు. అమరావతిని ప్రధాన నగరంగా అభివృద్ధి చేసే ఆలోచన కూడా కేంద్రానికి ఉందని, ప్రస్తుత ప్రణాళికల ఆధారంగా అవసరమైన నిధులు అందిస్తామని హామీ ఇచ్చారు.

**మూసీ ప్రక్షాళనకు కేంద్రం చేయూత**

మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం సమర్పించిన ప్రతిపాదనలపైనా ఖట్టర్ మాట్లాడారు. "మొదటి దశలో 9 కిలోమీటర్ల మేర రివర్‌ఫ్రంట్ అభివృద్ధి చేస్తాం. నీటి నాణ్యతను పర్యవేక్షించేందుకు ప్రతి 5 కిలోమీటర్లకు ఒక మురుగునీటి శుద్ధి కేంద్రం (ఎస్‌టీపీ) ఏర్పాటుకు ఆమోదం తెలిపాం. మూసీ ప్రక్షాళనకు అమృత్ పథకం, అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యూసీఎఫ్) ద్వారా నిధులు సమకూరుస్తాం" అని వివరించారు. ఇదే సమయంలో, పట్టణాభివృద్ధికి కేటాయించిన నిధులను రాష్ట్రాలు సక్రమంగా ఎందుకు వినియోగించుకోవడం లేదని అధికారులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మూసీ నది నీటి నాణ్యతను పరీక్షించేందుకు ఒక టెస్టింగ్ ల్యాబొరేటరీకి ఆమోదం లభించిందని, హైదరాబాద్ మెట్రోకు 50:50 వాటా పద్ధతిపై చర్చలు జరిగాయని ధ్రువీకరించారు.

# తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అరెస్టు

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను పోలీసులు అరెస్టు చేశారు. హైదరాబాద్ నగరంలోని నాంపల్లిలో గల సింగరేణి భవన్ వద్ద ఆందోళనకు దిగిన కవితను అదుపులోకి తీసుకున్నారు. సింగరేణి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కవిత సింగరేణి భవన్ ఎదుట బైఠాయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, డిపెండెంట్ ఉద్యోగులను పునరుద్ధరించాలని ఆమె అన్నారు.

సింగరేణి సమస్యలను పరిష్కరించలేని అసమర్థ ప్రభుత్వమని ఆమె విమర్శించారు. కార్మికుల కోసం మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో కవితతో పాటు బైఠాయించిన వారిని పోలీసులు అదుపులోకి తీసుకుని నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సింగరేణి భవన్‌ను కవిత ముట్టడిస్తుందన్న సమాచారంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# రైతులు కాలర్ ఎగరేసుకునేలా చేస్తా

వ్యవసాయ రంగంలో వినూత్న మార్పులు తెస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునా యుడు వెల్లడించారు. రైతులు పాత విధానాలను విడనాడి.. నూతన ఒరవడితో పంటలు సాగు చేసేలా ప్రోత్సాహకాలు అందిస్తామని తెలిపారు. పంచ సూత్రాల అమలుతో రైతులు కాలర్ ఎగరేసుకుని తిరిగేలా చేస్తామని హామీ ఇచ్చారు. వైఎస్సార్ కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రి మండలంలో 'పీఎం కిసాన్- అన్నదాత సుఖీభవ' కింద రెండో విడత నిధులను ముఖ్యమంత్రి బుధవారం విడుదల చేశారు. తొలుత కోయంబత్తూరు నుంచి ప్రధాని నరేంద్రమోదీ పాల్గొన్న ఈ కార్యక్రమాన్ని ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా రైతులతో కలిసి వీక్షించారు. అనంతరం రెండో విడతగా ఒక్కొక్కరికి రూ.7వేల చొప్పున

రూ.3,315 కోట్లను 46,85,838 మంది రైతుల బ్యాంకు ఖాతాలకు ముఖ్యమంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడారు. 'ఇప్పటివరకు రెండు విడతల్లో రూ.14 వేలు జమచేశాం. మూడోవిడతగా మరో రూ.6వేలు చెల్లిస్తాం. దీంతో ఏడాదికి రూ.20వేల సాయం అందుతుంది. వైకాపా పాలనలో ఆర్థిక విధ్వంసం జరిగి రాష్ట్రానికి ఇబ్బందులు తలెత్తినా హామీలు అమలు చేస్తున్నాం' అని సీఎం చంద్రబాబు అన్నారు. 'రైతులంతా సాగులో సాంకేతికతను వినియోగించాలి. ఇందుకు పలు విధానాలు తీసుకొస్తాం. కేంద్రం, రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్లు రైతుల కోసం పనిచేస్తున్నాయి. దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్నాం. మరింతగా విస్తరించి పురుగు మందుల అవశేషాలు లేని పంటలను సాగు చేసి ప్రపంచ దేశాలకు ఎగుమతి చేద్దాం. రాయలసీమ ఎడారి అవుతుందన్నారు. రాయలసీమ ప్రజల్లో ఆశలు చిగురింపజేసిన వ్యక్తి ఎన్టీఆర్. ఎన్ని ఇబ్బందులు వచ్చినా నదుల అనుసంధానం పూర్తిచేస్తా. రాష్ట్రంలో అన్ని ప్రాజెక్టులు, చెరువులు నీటితో కళకళలాడుతున్నాయి. ఉచిత విద్యుత్తుకు ఏటా రూ.10వేల కోట్లు వెచ్చిస్తున్నాం. జలవనరులు బాగా ఉన్నందున రూ.5వేల కోట్ల వరకు ఆదా అవుతాయి. వీటిని రైతుల కోసం వెచ్చిస్తాం' అని చంద్రబాబు తెలిపారు.

**రైతు రవి అందించిన గొర్రెపిల్లతో**
**పురుగున్న మొక్కకే మందు**

'తుపాను సమయంలో సాంకేతికతను వినియోగించడంతో ప్రాణ, ఆస్తినష్టాన్ని తగ్గించాం. గ్రీన్ ఎనర్జీ వినియోగం పెంచుతాం. రైతులు రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందుల వినియోగం తగ్గించాలి. వరికి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి. వైకాపా ప్రభుత్వం భూసార పరీక్షల్ని సైతం ఆపేసింది. శాటిలైట్ ద్వారా భూసార పరీక్షలు చేసే సాంకేతిక పరిజ్ఞానం తెస్తున్నాం. డ్రోన్‌లో కెమెరా అమర్చి పురుగున్న మొక్కకే క్రిమిసంహారక మందు చల్లేలా సాంకేతికత తీసుకొస్తాం' అని సీఎం తెలిపారు. భూమిలో, వాతావరణంలో తేమ శాతాన్ని లెక్కించి పంటకు నీటి తడులు ఇచ్చేలా సాంకేతికత తీసుకొస్తాం. పంట సాగు నుంచి మార్కెటింగ్ వరకు వ్యవస్థను అనుసంధానం చేస్తాం. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని ప్రధాని మోదీని కోరతా. ం

దీనిపై ఇప్పటికే నివేదిక ఇవ్వాల్సి ఉండగా అందలేదు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తాం. గుజ్జు పరిశ్రమలు తీసుకొస్తున్నాం. మార్కెటింగ్, లాజిస్టిక్ వ్యవస్థలను బలోపేతం చేసి రైతుల్ని అన్ని రకాలుగా ఆదుకుంటాం' అని చంద్రబాబు హామీ ఇచ్చారు. అనంతరం పంట పొలాలకు చేరుకుని రైతులతో ముఖాముఖి మాట్లాడారు. తోటల్లోకి వెళ్లి ఉద్యాన పంటల సాగును పరిశీలించారు. ప్రకృతి సేద్య విధానాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. మహిళా కూలీలతో ముచ్చటించారు. అంతకు ముందు రైైతులతో కలిసి చెట్టు కింద రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి, తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసులరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి, కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# బీహార్ ఎన్డీయే శాసనసభాపక్ష నేతగా నితీశ్ కుమార్ ఖరారు

ఎన్డీయే శాసనసభా పక్ష నేతగా నితీశ్ కుమార్ ఎన్నికయ్యారు. ఎన్డీయే శాసనసభా పక్ష సమావేశంలో ఎమ్మెల్యేలు నితీశ్‌ను కూటమి నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మరికాసేపట్లో గవర్నర్‌ను కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన లేఖ సమర్పించనున్నారు. నితీశ్ కుమార్ రేపు పదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉంది. పాట్నాలోని గాంధీ మైదానంలో ఆయన ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరగనుంది. ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి 200కు పైగా స్థానాల్లో విజయం సాధించింది. ఎన్డీయే కూటమిలో భాగమైన బీజేపీ 89 స్థానాల్లో, జేడీయూ 85 స్థానాల్లో, ఎల్జేపీ (పాశ్వాన్) 19 స్థానాల్లో గెలుపొందాయి. ప్రతిపక్ష మహాఘట్‌బంధన్ ఈ ఎన్నికల్లో పరాజయం పాలైంది. జేడీయూ 25 స్థానాల్లో గెలుపొంది ప్రతిపక్ష హోదాను నిలబెట్టుకుంది.

## ఏబీసీ న్యూస్ లైసెన్సును రద్దు చేస్తా

మొదటి పేజీ తరువాయి
అని అడిగారు.

సల్మాన్‌ను ఉద్దేశించి.. 'జర్నలిస్టు ఖషోగ్గీని మీరే హత్య చేయించారని అమెరికా నిఘా వర్గాలు నిర్ధారణకు వచ్చాయి.. ఈ సమయంలో మీరు అధ్యక్షుడి కార్యాలయంలో ఉండటంపై సెప్టెంబరు 11 బాధితులు ఆగ్రహంగా ఉన్నారు.. మిమ్మల్ని అమెరికన్లు ఎందుకు నమ్మాలి..' అని ప్రశ్నించారు.

**అదే ప్రశ్నను అధ్యక్షుడికీ సంధించారు.**

ట్రంప్ సమాధానమిస్తూ.. సౌదీ అరేబియాలో తన కుటుంబ వ్యాపారాలను సమర్థించుకున్నారు. ఖషోగ్గీ హత్యలో అమెరికా నిఘా విభాగం ఇచ్చిన నివేదికను తోసిపుచ్చారు. యువరాజు సల్మాన్ స్పందిస్తూ.. ఖషోగ్గీ హత్య బాధాకరమని, పెద్ద తప్పిదమని పేర్కొన్నారు. అనంతరం ట్రంప్ స్పందిస్తూ విలేకరిపై విరుచుకుపడ్డారు. 'ఏబీసీ న్యూస్ లైసెన్సును వెనక్కి తీసుకోవాలని ఆలోచిస్తున్నా. ఎందుకంటే మీవన్నీ ఫేక్ న్యూస్. మీరు 97శాతం ట్రంప్‌పై వ్యతిరేకతతో ఉంటారు. ఎన్నికల్లో నేను భారీ మెజారిటీతో గెలిచానంటే మీవన్నీ నమ్మదగిన వార్తలు కావని అర్థం' అని వ్యాఖ్యానించారు. అమెరికాకు నాటోయేతర అతి పెద్ద మిత్ర దేశంగా సౌదీ అరేబియాను పరిగణిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఇరుదేశాల మధ్య రక్షణ, వాణిజ్య, భద్రతా సహకారాన్ని పెంపొందిస్తామని వెల్లడించారు.

# మారేడుమిల్లిలో మరో ఎన్‌కౌంటర్

మొదటి పేజీ తరువాయి
ఎన్‌కౌంటర్‌లో హతమైన నంబాల కేశవరావు (బస్వరాజ్) వద్ద గార్డు కమాండర్‌గా పనిచేసిన జ్యోతి ఎలియాస్ సరితతో పాటు మరో ఐదుగురు ఏరియా కమిటీ సభ్యులు ఈ ఎదురుకాల్పుల ఘటనల్లో మరణించారు. వీరిలో టెక్ శంకర్‌ది శ్రీకాకుళం జిల్లా కాగా మిగిలిన ఆరుగురు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందినవారు. టెక్ శంకర్, జ్యోతి మినహా చనిపోయిన మిగతా ఐదుగురు మావోయిస్టుల పేర్లను పోలీసులు అధికారికంగా ప్రకటించలేదు. ఆ ఐదుగురూ ఛత్తీస్‌గఢ్‌లోని జగరగొండ ఏరియాలో క్రియాశీలకంగా వ్యవహరించారని తెలుస్తోంది. అక్కడ పోలీసు ఆపరేషన్లు, నిర్బంధం పెరగటంతో.. ఏవోబీలో తలదాచుకునేందుకు ఇక్కడికి వచ్చినట్లు నిఘా వర్గాలు గుర్తించాయి.

**కొనసాగుతున్న కూంబింగ్**

మంగళవారం జరిగిన ఎదురుకాల్పుల ఘటన నుంచి దాదాపు 19 మంది మావోయిస్టులు తప్పించుకున్నారని, వీరిలో కొందరు కీలకనేతలు ఉన్నారని భద్రతా బలగాలు గుర్తించాయి. వారి కోసం 'ఆపరేషన్ సంభవ్' పేరిట పోలీసులు, కేంద్ర బలగాలు అన్ని వైపుల నుంచి విస్తృతంగా కూంబింగ్ చేపట్టాయి. ఈ క్రమంలో మారేడుమిల్లికి 7.5 కి.మీ దూరంలోని జీఎంవలస అటవీ ప్రాంతంలో బుధవారం వేకువజామున కొందరు మావోయిస్టులు భద్రత బలగాలకు ఎదురుపడ్డారు. 5 నుంచి 5.45 గంటల మధ్య ఇరుపక్షాల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మరణించారు. ఈ విషయాన్ని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ బుధవారం రంపచోడవరంలో ధ్రువీకరించారు. ఘటనా స్థలం నుంచి ఏకే47 రైఫిళ్లు-2, ఏకే47 మ్యాగజైన్లు-5, ఏకే47-72 రౌండ్లు, ఎస్‌బీబీఎల్ గన్లు-5, డిటోనేటర్లు, కార్డక్స్ వైర్లు స్వాధీనం చేసుకున్నారు. మరో 12 మంది తప్పించుకున్నారని పోలీసులు భావిస్తున్నారు.

**వాసు, అనిత, షమ్మీ, లోకేశ్, సురేష్, జ్యోతి**
**ప్రాథమిక సమాచారం మేరకు మృతులు వీరే**

1. మెట్టూరు జోగారావు ఎలియాస్ టెక్ శంకర్- స్వస్థలం: శ్రీకాకుళం జిల్లా వజ్రపుకొత్తూరు మండలం బాతుపురం గ్రామం

**ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు. టెక్నికల్ టీమ్ ఇన్‌ఛార్జి.**

2. జ్యోతి ఎలియాస్ సరిత- స్వస్థలం: కిస్టారం ప్రాంతం, సుక్మా జిల్లా, ఛత్తీస్‌గఢ్ డివిజనల్ కమిటీ సభ్యురాలు. దివంగత నంబాల కేశవరావుకు గార్డ్ కమాండర్‌గా పనిచేశారు.

**3. సురేష్ ఎలియాస్ రమేష్- స్వస్థలం: ఛత్తీస్‌గఢ్**

ఏరియా కమిటీ సభ్యుడు, జగరగొండ ఏరియా కమిటీలో క్రియాశీలక వ్యక్తి.

**4. లోకేశ్ ఎలియాస్ గణేశ్- స్వస్థలం: ఛత్తీస్‌గఢ్**

ఏరియా కమిటీ సభ్యుడు, జగరగొండ ఏరియా కమిటీ మిలీషియా కమాండర్. పార్టీ అగ్రనేత కటకం సుదర్శన్‌కు గార్డ్‌గా పనిచేశారు.

**5. సైను ఎలియాస్ వాసు- స్వస్థలం: ఛత్తీస్‌గఢ్**

ఏరియా కమిటీ సభ్యుడు, జగరగొండ ఏరియా డిప్యూటీ కమాండర్.

**6. అనిత- స్వస్థలం: ఛత్తీస్‌గఢ్**

ఏరియా కమిటీ సభ్యురాలు. జగరగొండ ఏరియాలో క్రియాశీలక సభ్యురాలు.

**7. షమ్మి- స్వస్థలం: ఛత్తీస్‌గఢ్**

ఏరియా కమిటీ సభ్యురాలు. జగరగొండ ఏరియాలో క్రియాశీలకంగా వ్యవహరించారు.

**'ఆపరేషన్ సంభవ్' కొనసాగిస్తాం**

ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాల ఆపరేషన్లు, నిర్బంధం పెరిగిపోవటంతో కొన్నాళ్ల కిందట ఏవోబీలో అడుగుపెట్టిన మావోయిస్టులు.. మారేడుమిల్లి పరిసర అటవీ ప్రాంతంలో తిరుగుతున్నట్లు గుర్తించాం. వారి కోసం మూడు రోజులుగా ముమ్మరంగా కూంబింగ్ నిర్వహిస్తున్నాం. బుధవారం జరిగిన ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మరణించారు. భద్రత బలగాలకు ఎలాంటి నష్టం వాటిల్లలేదు. తప్పించుకుని పారిపోయిన మిగిలినవారి కోసం 'ఆపరేషన్ సంభవ్' కొనసాగిస్తాం. మావోయిస్టు పార్టీ సీనియర్ క్యాడర్ నాయకుల్ని కోల్పోయింది. ఏపీ నుంచి ఎలాంటి రిక్రూట్‌మెంట్లు లేవు. ఛత్తీస్‌గఢ్ నుంచి ఇక్కడకు తీసుకొస్తున్నారు. ఎన్‌కౌంటర్‌లో చనిపోయినవారి మృతదేహాలను వారి కుటుంబసభ్యులకు అప్పగిస్తాం.

# చేగుంటలో 20,11,2025 గురువారం నాడు, ఫెన్సింగ్ (కత్తియుద్ధం) పోటీలు

**నవంబర్ 19 (సీ కే న్యూస్) చేగుంట:**
రేపు అనగా గురువారం 19,11,2025 నాడు ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి అండర్ 14,అండర్ 17, అండర్ 19 బాల బాలికల ఫెన్సింగ్ (కత్తి యుద్ధం)పోటీలు చేగుంటలోని మోడల్ స్కూల్ ఆవరణలో జరుగుతాయని మెదక్,సిద్దిపేట, సంగారెడ్డి ఆర్గనైజింగ్ సెక్రటరీలు నాగరాజు, సౌందర్య, శ్రీనివాస్, గణపతి,సమ్మయ్య ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.అండర్ 14 క్రీడా పోటీలో పాల్గొనే క్రీడాకారిణులు క్రీడాకారులు 1హ1- 2012 జన్మించినవారు అయి ఉండాలని, అండర్ 17బాల,బాలికలు1- 1- 2009 తరువాత జన్మించిన వారై ఉండాలని,అండర్ 19 క్రీడాకారులు,క్రీడాకారిణిలు 1- 1- 2007 తరువాత జన్మించిన వారై ఉండాలని,క్రీడాకారులు,క్రీడాకారిణిలు తమ వెంట ఆధార్ కార్డు, బోనఫైడ్, జన్మదిన ధ్రువపత్రంతో పాటు నాలుగు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తమ వెంట తీసుకుని ఉదయం 9:30 గంటల వరకు మోడల్ స్కూల్ ఆవరణలో రిపోర్ట్ చేయాలని వారు తెలిపారు.
పూర్తి వివరాలకు కోచ్
కరణం గణేష్ రవికుమార్ ను
9666632023,0573296678 నంబర్లలో సంప్రదించాలని వారు తెలిపారు.

# పెండింగ్ డీఏలను వెంటనే ప్రకటించాలి

- టీఎస్ యుటిఎఫ్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు సిహెచ్ రవీందర్ రాజు డిమాండ్.



**సి.కె న్యూస్ నవంబర్ 19 బుధవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్.** ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న 5 విడతల కరువు బత్యాన్ని వెంటనే విడుదల చేయాలని టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు సిహెచ్ రవీందర్ రాజు డిమాండ్ చేశారు .బుధవారం ధర్మసాగర్ మండలంలోని వివిధ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు క్యాంపెయిన్ నిర్వహించారు. పెద్ద పెండ్యాల, తాటికాయల, ధర్మసాగర్ బాలికల ఉన్నత ,మలక్పల్లి మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ పి ఆర్ సి కమిటీ నివేదికను వెంటనే తెప్పించుకొని అమలు చేయాలని, 2010 కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయించాలని, డైట్ కళాశాలలో, బీఈడీ కళాశాలలో బోధన సిబ్బందిని నియమించాలని ,డిప్యూటీ డీఈవో, డీఈవో పోస్టులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.
జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు మాట్లాడుతూ
మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు జీరో వన్ జీరో(010) హెడ్ కింద వేతనాలు మంజూరు చేయాలని, గురుకుల పాఠశాలల పని వేళలు మార్చాలని, కేజీబీవీ మహిళా సిబ్బందికి మినిమం టైం స్కేల్ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ మండల బాధ్యులు సురేష్ ,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి భక్తులకు నిత్యవసర సరుకులు అందజేత.

- విరాళాధాత కసిర బోయిన లింగయ్య యాదవ్.



**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి** బాలరాజు యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామంలో అయ్యప్ప స్వాములు దాదాపు 30 మంది వరకు మాల ధారణ నిర్వహించినారు అదే గ్రామానికి చెందిన సేవాకర్త విరాళాధాత కీర్తిశేషులు తుమ్మల నరసయ్య సేవా సమితి అధ్యక్షులు కసిర బోయిన లింగయ్య యాదవ్ పాల్గొని అయ్యప్ప భక్తులకు నిత్యవసర సరుకులు అందజేసినారు.
కసిరబోయిన లింగయ్య యాదవ్ మీడియాతో మాట్లాడుతూ దైవభక్తి ప్రతి మానవుని జీవితంలో ఒక భాగంఅని మాట్లాడినారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో. భారతరత్న స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి.







**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబరు 19.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి పట్టణ అధ్యక్షులు భారత రత్న స్వర్గీయ ఇందిరా గాంధీ గారి జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించినారు మీడియాతో పాశం సత్తిరెడ్డి నూతి రమేష్ ఉలిపే మల్లేశం బద్దం సంజీవరెడ్డి ఈతాప రాములు బోల శ్రీనివాస్ కాసుల వెంకన్న మీడియాతో మాట్లాడుతూ గరీబ్ హటావో నినాదంతో పేదరికం అసమానతలను తగ్గించిన మహోన్నత నాయకురాలు ఉక్కు మహిళ అని మాట్లాడినారు ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గ్రామ శాఖ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కోటి మహిళలకు కోటి చీరలు - రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక పండగ వాతావరణం.

- పారదర్శకతతో ఇందిరమ్మ చీరల పంపిణీ - కలెక్టర్లకు ముఖ్యమంత్రి ఆదేశాలు..
- వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రితో జిల్లా కలెక్టర్ల సమీక్షా సమావేశం..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 19,**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి, గౌరవం మరియు ఆర్థిక స్వావలంబనను బలపరచడంలో భాగంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, మహిళా సంఘాల ప్రతినిధులతో రాష్ట్రవ్యాప్త వీడియో కాన్ఫరెన్స్ బుధవారం జరిగింది. ఈ సమావేశానికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకాటి శ్రీహరి, సిఎం సలహాదారు వేణు నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సహా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కోటి మహిళలకు కోటి చీరల పంపిణీని ప్రారంభించిందని తెలిపి, ఈ కార్యక్రమం తెలంగాణ సంప్రదాయానికి ప్రతీకగా నిలవాలని సూచించారు. ప్రతీ నియోజకవర్గానికి ప్రత్యేక అధికారులను నియమించాలని, మండల కేంద్రాల్లో ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో చీరల పంపిణీని పండగ వాతావరణంలో నిర్వహించాలని ఆదేశించారు. మహిళల ఆర్థిక పురోగతికి ఆర్టీసీ ఉచిత ప్రయాణం, యూనిఫారమ్ కుట్టే బాధ్యతలు, ఇందిరా మహిళా శక్తి బజార్, అమెజాన్‌తో ఒప్పందాలు జరుగుతున్నాయని మహిళలు తయారు చేసే వస్తువులకు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్‌లో గుర్తింపు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడం తమ సంకల్పమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో భద్రాద్రి కొత్తగూడెంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సెర్ప్ అధనపు డి ఆర్ డి ఓ నీలేష్,డి పి ఓ అనూష, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ సుజాత, ఇల్లందు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, అశ్వరావుపేట మున్సిపల్ కమిషనర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు. సమావేశ మందిరంలో మహిళా సంఘాల సభ్యులు ముఖ్యమంత్రి ప్రసారాన్ని వీక్షించారు.

**అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ..**
జిల్లాలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని అత్యంత బాధ్యతతో, సమగ్రమైన ప్రణాళికతో అమలు చేయాలని అన్ని శాఖల అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ప్రతి అర్హత గల మహిళకు చీర అందేలా గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకు పంపిణీ ప్రక్రియను నిష్పాక్షికంగా అమలు చేయాలని, ఎలాంటి తప్పిదాలు, ఆలస్యాలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. పంపిణీ కేంద్రాల్లో బౌతిక ఏర్పాట్లు, రికార్డుల నిర్వహణ, రశీదుల యాజమాన్యం పూర్తిగా పారదర్శకంగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మహిళలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా ప్రత్యేక కౌంటర్లు, సిబ్బందిని ఏర్పాటు చేయాలని, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాలతో సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేయాలని పేర్కొన్నారు.
ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయడం అత్యంత అవసరమని కలెక్టర్ అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నవంబర్ 19 నుండి డిసెంబర్ 9 వరకు, పట్టణ ప్రాంతాల్లో మార్చి 1 నుండి 8 వరకు పంపిణీకి అవసరమైన అన్ని ఏర్పాట్లు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు
అనంతరం 'జల్ సంచయ్ –జన్ భాగీదారీ' కార్యక్రమంలో జిల్లా సాధించిన జాతీయ అవార్డు సందర్భంగా మహిళా సంఘాల సభ్యులు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మరియు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనలను మహిళ సంఘ సభ్యులు సత్కరించారు.

# తపస్ ఆధ్వర్యంలో మెదక్ ఎంపీ కి వినతి పత్రం



**నవంబర్ 19 (సీ కే న్యూస్) చేగుంట** : చేగుంట మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మెదక్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో 2010 కంటే ముందు నియమితులైన ఉపాధ్యాయులందరికీ టెట్ నుంచి మినహాయింపు ఇచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వం తో సంప్రదించి, అదేవిధంగా లోక్ సభలోఈ అంశాన్ని ప్రస్తావించాలని తపస్ మెదక్ జిల్లా శాఖ ఎంపీ రఘునందన్ రావు ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో తపస్ మెదక్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్ , తపస్ రాష్ట్ర కార్యదర్శి దుబాషి భాస్కర్, చేగుంట మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రావుల వెంకటేశం, కృష్ణమూర్తి, తపస్ జిల్లా బాద్యులు కృష్ణమూర్తి, సురేందర్,ఎస్.రమేష్, సుమతి, మంజులత, సంధ్యా రాణి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు,

# గుంతల రోడ్లు బీఆర్ఎస్ పోరు ఎంపీడీవో కు వినతి..

- ఎంపీడీవో కి వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ముత్యాల రాజేష్...
- చుంచుపల్లిలో రోడ్లు తాగునీటి సమస్యలపై బీఆర్ఎస్ పోరు ఎంపీడీఓ కు వినతిపత్రం...
- గుంతల రోడ్లు, పారిశుద్ధ్యంపై డిజిటల్ క్యాంపెయిన్ చేసినా స్పందన కరువు...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ చుంచుపల్లి ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 19,**చుంచుపల్లి మండలంలో తీవ్రంగా దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తులు, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు బుధవారం ఎంపీడీఓ కార్యాలయాన్ని ముట్టడించి, వినతిపత్రం సమర్పించారు. జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కంతారావు పిలుపు మేరకు మండలంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. మండల బీఆర్ఎస్ అధ్యక్షులు యాకయ్య రాజేష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఎంపీడీఓ కార్యాలయానికి చేరుకున్నారు.
ప్రభుత్వంలో కదలిక కరువు మండలంలో రోడ్లు పూర్తిగా గుంతలమయంగా మారి ప్రయాణానికి తీవ్ర ఆటంకాలు కలిగిస్తున్నాయని, గతంలో ఈ సమస్యలపై పలుమార్లు డిజిటల్ క్యాంపెయిన్ నిర్వహించినా కూడా ప్రభుత్వంలో ఎటువంటి కదలిక రాలేదని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. రోడ్ల మరమ్మత్తులు తక్షణమే చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. మండలం లోని గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్య పనులు నత్తనడకన నడుస్తున్నాయని, దీంతో ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. మంచినీటి సరఫరా కూడా మూడు నుంచి నాలుగు రోజులకు ఒకసారి మాత్రమే వస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యలపై యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని వారు ఎంపీడీఓ కార్యాలయ అధికారిణి సిహెచ్ సుభాషిని కి వినతిపత్రం అందజేశారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శాంతి , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రంగరాజు రాజేష్ , సాగర్, రమేష్, శ్రీకాంత్ నాయక్, రవి, మనోహర్, దీపక్, మాజీ సర్పంచ్ గుమ్మడి సాగర్, ఎండి యూసుఫ్, కలకోట ఐలయ్య, బోనగిరి శ్రీకాంత్, తాతారావు, ధరావత్ నాగమణి, బావుసతీష్, మునావర్, అజర్, రవితేజ, గూడెల్లి ముఖేష్, సుమంత్, చుంచుపల్లి మైనారిటీ నాయకులు హైమద్ రామంచి శీను, శివ, మాచర్ల ప్రదీప్ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాట్లకు సమాయత్తం


**తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవతో...**



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**మండల పరిధిలోని నాగులంచలో రూ 2.40 లక్షల కోట్ల వ్యయం తో తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణానికి ముగ్గులు పోసి భూమి పూజకు సిద్ధం చేస్తున్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిశ్రీ భట్టి విక్రమార్క మల్లు నియోజకవర్గ పరిధిలో నాగులవంచ గ్రామాన్ని రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్నారు. జిల్లా కలెక్టర్దురిశెట్టి అనుదీప్ , జిల్లా విద్యాధికారి శ్రీ చైతన్య జైన్ ఆదేశానుసారం మధిర నియోజకవర్గంలో నియోజకవర్గంలో నాగులవంచ ఈ పాఠశాల నిర్మాణానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. దీనికి కావలసిన స్థల ఏర్పాట్లను భవన నిర్మాణానికి కావలసిన పరిశీలించి పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాగులంచ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనపర్తి వెంకటేశ్వర్లు, ఏఈ గంగా ప్రసాద్, మత్కేపల్లి మార్కెట్ యాడ్ చైర్మన్అంబటి వెంకటేశ్వర్లు, గ్రామ మాజీ సర్పంచ్ ఆలస్యం బసవయ్య,టి పి ఎస్ పాఠశాల పాలకమండలి సభ్యులు, గ్రామ పెద్దలు వీరభద్రం తదితరులు పాల్గొన్నారు..
ఈ సందర్భంగా.. నాగులవంచ గ్రామపెద్దలు,నాయకులు,గ్రామప్రజలు. మల్లు భట్టి విక్రమార్క కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# లోతుకుంట దగ్గర పత్తి కొనుగోలు సీసీ కేంద్రం ప్రారంభం.

పత్తి రైతులు సిసి కేంద్రాన్ని సంప్రదించాలి



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ 19.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో లోతుకుంట దగ్గర పత్తి కొనుగోలు కేంద్రం యాజమాన్యం సిబ్బంది రైతులు పాల్గొని రైతులకు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం ఆదేశం మేరకు పత్తి కొనుగోలు సీసీ కేంద్రం ప్రారంభించడం జరిగింది.
యాజమాన్యం మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయించిన ధరకు పత్తి కొనుగోలు చేయబడునని పండించే పత్తి రైతు ప్రభుత్వ నిర్ణయించిన ఏ గ్రేడ్ మ్యాచరు వచ్చే విధంగా చూసుకోవాలని దళారులను నమ్మి మోసపోవద్దని ఇప్పటికే అకాల వర్షం వలన రైతులు చాలా నష్టపోయినారని ప్రభుత్వం నిర్ణయించిన ఏ గ్రేడ్ ధరకు ప్రతి అమ్ముకునే విధంగా రైతులు ప్రయత్నం చేయాలని కోరినారు సీసీ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో రైతులు పత్తి కంపెనీ యజమాన్యం సిబ్బంది పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమం నకు హాజరైన జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాడిపల్లి భాస్కర్ గౌడ్....



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని గ్రామంలో అయ్యప్ప స్వామి మాల ధరించి. 40 రోజులు నిష్ఠతో దీక్ష పూనుకొని భక్తి శక్తులతో అయ్యప్ప స్వామి. భజన కార్యక్రమం చేసి. శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయం చింతకాని నందు. అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఖమ్మం జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్ గౌడ్. 40 రోజులు దీక్ష తీసుకొని 40 మంది అయ్యప్ప స్వామి మాల తీసుకున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరుచున్నాను ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి రాంబాబు. కొమ్మిని రామారావు.పాల్గొన్నారు..

# అరూరు గ్రామ పరిధిలో 7o8 913 సర్వే నెంబర్లు దాదాపు 40 ఎకరాలు కబ్జాకు గురైంది.

**పట్టా ఒకరి పేరు మీద కబ్జా లో ఇంకొకరు.**
**పై అధికారులు స్పందించి వెంటనే పరిశీలించి అసలైన రైతులకు న్యాయం చేయాలి.**



సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ 19. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామంలో అరూరు గ్రామానికి చెందిన రైతులు పిట్టల సుధాకర్ బోగారం మంజుల కిష్టయ్య గొడుగు మణెమ్మ మీడియాతో మాట్లాడుతూ సర్వే నెంబరు 7%శీ%8 913 సర్వే నెంబర్లు అవకతవకలు ఉన్నాయని పట్టా మా పేరు మీద ఉన్న కబ్జాలో మేము లేము దీనికి కారణం అరూర్ గ్రామానికి చెందిన వ్యక్తులు చిట్టేడి జనార్దన్ రెడ్డి అన్నదమ్ములు కుటుంబ సభ్యులు మా సొంత భూమి కబ్జాలోకి రానివ్వడం లేదు దయచేసి మండల అధికారులు జిల్లా అధికారులు స్పందించి దాదాపు 45 ఎకరాలకు కబ్జాకు గురైన భూమిని పరిశీలించాలని మా పేరు లో ఉన్న భూమిని మాకు వచ్చే విధంగా స్పందించాలని మీడియా ద్వారా కోరినారు ఈ కార్యక్రమంలో సుక్క ముత్యాలు బుర్ర నరసింహ పిట్టల సుధాకర్ బోగారం మంజుల క్రిష్టయ్య గొడుగు మణెమ్మ పాల్గొన్నారు

## జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వాలి.....

- టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతిపత్రం...
- ఫీజు రాయితీ ఇవ్వని పాఠశాలపై కఠిన చర్యలు ఉంటాయి...
- జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి జర్నలిస్టులకు స్పష్టమైన హామీ....
- త్వరలో డిఈవో ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తాం....



సి కే న్యూస్ షాద్ నగర్:నవంబర్ 19
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు, కార్పొరేటు పాఠశాలల్లో 50% ఫీజు రాయితీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి టిడబ్ల్యుజేఎఫ్ నాయకులు జర్నలిస్టులు భారీగా హాజరయ్యారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు గణేష్, ప్రధాన కార్యదర్శి సైదులు, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, మణి కుమార్, రాందాస్, జిల్లా సహాయ కార్యదర్శులు ప్రభాకర్, నర్సింహ్మా, నేషనల్ కౌన్సిల్ సభ్యులు దేవేందర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఖాజా పాషా, శ్రీనివాస్, తదితరుల తో కలిసి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వడంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అని, జర్నలిస్టులకు నూతన అక్రిడేషన్ కార్డులను ఇవ్వాలని అదేవిధంగా ఇల్లు స్థలాలు హెల్త్ కార్డులు తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ కు విన్నవించారు.

**ఫీజు రాయితీ ఇవ్వని పాఠశాలపై కఠిన చర్యలు ఉంటాయి... జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి..**

రంగారెడ్డి జిల్లా పరిధిలో పనిచేస్తు అక్రిడేషన్ కలిగివున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో 50% ఇవ్వాలని గతంలోనే ఆదేశాలు జారీ చేశామని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తెలిపారు. త్వరలోనే డిఇఓతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి జర్నలిస్టుల పిల్లలకు స్కూళ్లలో ఫీజు రాయితీ ఇవ్వటానికి నిరాకరిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకుంటామని స్పష్టమైన హామీ ఇచ్చారు. జర్నలిస్టులు తమ పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో రాయితీ దక్కని పక్షంలో నేరుగా తమకు ఫిర్యాదు చేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. రాయితీ నిరాకరించిన పాఠశాలలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. అక్కడేషన్ల అంశానికి వస్తే రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనిదని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు త్వరలో నూతన అక్కడేషన్ కార్డులు జారీ చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్ష, కార్యదర్శులు చిలువేరు యాదగిరి, జగన్, షాద్ నగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రాఘవేందర్ గౌడ్,నరేష్, చేవెళ్ల అధ్యక్షులు రాజు, మహేశ్వరం అధ్యక్ష, కార్యదర్శులు నర్సింహా, సురేందర్, రాజేందర్ నగర్ అధ్యక్షులు గోపాల్, ఎల్ బి నగర్ అధ్యక్షులు శ్రీ రాములు, జిల్లా ప్రచార కార్యదర్శి నరసింహ రెడ్డి, షాద్ నగర్ డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు ఆంజనేయులు గౌడ్ , సాయినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## రాజీలేని పోరాటాల ద్వారానే జర్నలిస్టుల సమస్యల పరిష్కారం




- తెలంగాణ వచ్చినా.. ప్రభుత్వాలు మారినా రాతమారని జర్నలిస్టుల బతుకులు
- జర్నలిస్టులను పట్టించుకోకపోతే ఉద్యమమే
- తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఖాజాపాషా (కేపీ)
- బీఆర్ఎస్ ..కాంగ్రెస్.. ఎవరొచ్చినా ఏమున్నది గర్వకారణం..?
- జర్నలిస్టులు తెలంగాణ పోరాటం చేయలేదా..
- అక్రిడియేషన్ కార్డులకు ఎందుకు ఇంత జాప్యం ఎందుకు..?
- డీఈఓ చెప్పినా వినిపించుకొని విద్యాసంస్థలు..
- జర్నలిస్టులను కరివేపాకులా నాయకులు వాడుతున్నారు
- రాష్ట్ర ప్రభుత్వం, అధికారుల తీరుపై "జర్నలిస్టు కేపీ" సంచలన వ్యాఖ్యలు
- చలో జర్నలిస్టుల రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఆందోళన కార్యక్రమం
- జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి కి వినతి పత్రం సమర్పణ

సి కే న్యూస్ షాద్ నగర్:నవంబర్ 19:తెలంగాణ కోసం ఓవైపు అక్షర పోరాటం చేశాం.. మరోవైపు ఉద్యమంలో పాలుపంచుకున్నాం.. తెలంగాణ వచ్చింది.. ప్రభుత్వాలు మారాయి.. కానీ జర్నలిస్టుల మా రాత మాత్రం మారలేదు.. ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా జర్నలిస్టుల బతుకులు తెల్లారుతున్నాయి.. ఇంకా ఎంతకాలం వేడుక చూస్తారు.. అంటూ షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి ఖాజాపాషా (కేపీ) ప్రభుత్వం పైనా, అధికారుల పైనా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జర్నలిస్టులకు అక్రిడియేషన్ కార్డులు, విద్యా సంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 50% ఫీజు రాయితీ కోరుతూ బుధవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ను ముట్టడించారు. షాద్ నగర్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, కార్యదర్శి నరేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో షాద్ నగర్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా కార్యదర్శి లక్కాకుల రమేష్ కుమార్, ప్రచార కార్యదర్శి నరసింహారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీశైలం ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని డివిజన్ జర్నలిస్టులు పెద్ద ఎత్తున విజయవంతం చేశారు. టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శేరిబాయి గణేష్ సైదులు ఆధ్వర్యంలో ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు జరిగిన ఆందోళనలో జర్నలిస్ట్ కేపీ మాట్లాడుతూ రెండేళ్లు దాటిన ఇప్పటిదాకా జర్నలిస్టులకు కొత్త అక్రిడియేషన్ కార్డులు ఇవ్వకుండా స్టిక్కర్లతో కాలక్షేపం చేస్తున్నారని విరుచుకుపడ్డారు. దీనివల్ల జర్నలిస్టు వృత్తి నుంచి తొలగించబడిన వ్యక్తులు కార్డులు ఉపయోగించుకుంటుండగా, కొత్త జర్నలిస్టులకు ఇప్పటివరకు కార్డులు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఐఏఎస్ అధికారులు, డి పి ఆర్ ఓ తదితరులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఉప ఎన్నికలు వస్తే హడావిడిగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసి చేతులు దులుపుకున్నారు.. కానీ ఇన్నేళ్లుగా అక్రిడియేషన్ కార్డులు ఇచ్చే విషయంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. పాఠశాలల్లో ఫీజు రాయితీ విషయంలోనూ డీఈవో లేఖలు ఇచ్చిన ప్రైవేటు విద్యాసంస్థలు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్నేళ్లుగా రంగంలో ఉంటూ నాయకులకు సేవ చేస్తూ జర్నలిస్టులు సాధించింది ఏమీలేదని అన్నారు. జర్నలిస్టులకు ఫ్లాట్లు ఇస్తామన్న ఆశలు కూడా నీరుగారిపోయాయని పేర్కొన్నారు. మనము సమాజంలో అందరి బాగోగులను పట్టించుకుంటాం.. కానీ మన బాగోగులు ఎవరూ పట్టించుకోరు.. ఇక్కడ కూడా మన సమస్యలు మనమే చెప్పుకోవాలి.. మనమే రాసుకోవాలి.. అంతే తప్ప మనకు ఎవరు మద్దతుగా రారు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు వెంటనే కొత్త అక్రిడేషన్ కార్డులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్.. కాంగ్రెస్ దొందు దొందే

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించే విషయంలో గత పది ఏళ్లలో బీఆర్ఎస్ పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించిందని జర్నలిస్టు కేపీ అన్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రెండేళ్లకు దగ్గర పడుతున్న ఇప్పటివరకు జర్నలిస్టుల సమస్య ల గురించి ప్రస్తావన లేదని అన్నారు. జర్నలిస్టుల విషయంలో రెండు ప్రభుత్వాలు దొందు దొందే అన్నట్టు వ్యవహరించడం దారుణం అన్నారు. గతంలో జర్నలిస్టుల మహాసభకు ముఖ్య అతిథిగా వచ్చిన మంత్రి శ్రీధర్ బాబు ఎన్నో చేస్తామని హామీ ఇచ్చారని, కానీ ఇప్పటిదాకా ఒక్కటి కూడా అమలులోకి రాలేదని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవచేసి జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. స్థానికంగా ఎమ్మెల్యేలు కూడా జర్నలిస్టుల అవసరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. చూసేవాళ్ళు జర్నలిస్టుల గురించి గొప్పగా చెప్పుకుంటారని, కానీ వాస్తవంలోకి వస్తే పేరు గొప్ప.. ఊరు దిబ్బ అన్నట్లుగా జర్నలిస్టుల పరిస్థితి ఉందని పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యలు తీర్చకపోతే ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి ముందుకు తీసుకు వెళ్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి తరలివచ్చిన జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా జర్నలిస్టు రాజేశ్వరి, షాద్ నగర్ జర్నలిస్టులు లక్కకుల రమేష్ కుమార్, నరసింహారెడ్డి, ఆంజనేయులు గౌడ్,శేఖర్ గౌడ్, సాయినాథ్ రెడ్డి, నరేష్, రాకేష్, మన్సూర్ అలీ ఖాన్, సలీం, కృష్ణ, వారణాసి జగన్, షకీల్, అశోక్, ఖాజా సోహెల్, శ్రీకాంత్, శ్రీనివాస్, భైరమోని మహేష్, అదేవిధంగా జిల్లాలోని ఎల్బీనగర్, ఇబ్రహీంపట్నం, ఆమనగల్, చేవెళ్ల, షాద్ నగర్, తదితర నియోజకవర్గాల జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు..

## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు, ఎస్సై శ్రీ చైతన్య కుమార్ రెడ్డి, అధ్యక్షతన




నవంబర్ 19 (సీ కే న్యూస్) చేగుంట:చేగుంట మండల కేంద్రంలో బుధవారం నాడు సైబర్ నేరాలపై మెదక్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, చేగుంట ఎస్ఐ శ్రీ చైతన్య కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఏఎస్ఐ శ్రీనివాస్, ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు,వారు మాట్లాడుతూ, మండలంలో ఉన్న ప్రజలు, ఎవరు ఏమి ఫోన్ చేసినా, ఓటిపి చెప్పకూడదని, బ్యాంకు నుంచి ఫోన్ చేసినాము, మీకు జాబ్ వస్తది, మీరు ముందుగా, మాకు కొన్ని డబ్బులు కట్టమని చెపుతారు, ఇలాంటి మోసపూరిత ఫోన్ కాల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు చెప్పారు ఎవరైనా సైబర్ నేరాలకు మోసపోతే, అందుబాటులో ఉన్న పోలీస్ స్టేషన్ కు కానీ, 1930 కు కానీ ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు,ఈ కార్యక్రమం లో ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి,ఎస్ ఐ 2, బిక్య నాయక్,కానిస్టేబుల్, బ్రహ్మం, రమేష్, మీనా, తదితరులు పాల్గొన్నారు,

## శిశు మందిర్ లో కార్తీకదీప ఉత్సవ వేడుకలు....

మహిమాన్వితమైనది కార్తీక మాసం...



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 19,
జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ప్రాంగణము లో కార్తీక మాసం దీపోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు పాఠశాల ప్రాంగణాన్ని కార్తీకదీపాలతో అలంకరించిన ఆచార్య బృందం కార్తీక మాస విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. క్రియేటివిటిలో భాగంగా పాఠశాల పిల్లలతో గోధుమ బియ్యపు పిండితో దీపపు ప్రతిమలను చేసి వాటితో దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి వ్యక్తి కార్తీకదీప వెలుగువలే, ఇతరులకు వెలుగును చూపుతూ సాగే పర్వదినంగా వారు విద్యార్థులకు సూచించారు ప్రతి వ్యక్తి భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను పాటించి ముందుకు సాగాలని వారు హితవు పలికారు ప్రతి పౌరుడు పౌర విధులను పాటించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు ఉద్బోధించారు. ప్రతి పౌరుడు భారత రాజ్యాంగాన్ని జాతీయ పతాకాన్ని , జాతీయ గీతాన్ని గౌరవించాలని , జాతియోధ్య లక్ష్యసాధనకు కృషి చేయాలని ,ప్రభుత్వ ప్రైవేటు ఆస్తులను కాపాడాలని, ప్రాణికోటి పట్ల దయ కలిగి ఉండాలని, తదితర భారత రాజ్యాంగంలోని పౌర విధులను ఈ సందర్భంగా పిల్లలకు గుర్తు చేశారు. ప్రతి పర్వదినానికి ఒక రకమైన కథనాలు ఉన్నాయని ఆచార్యులు విద్యార్థులకు సూచించారు ప్రతి విద్యార్థి దేశభక్తిని కలిగి ఉండి ,దేశం నాకేమిస్తుంది అనేది కాకుండా దేశానికి నేనేమి ఇస్తాను అనే దానిపై దృష్టి సారించాలని ,వారు కార్తీక దీప పర్వదిన సందర్భంగా ప్రబోధించారు ఈ కార్యక్రమంలో శిశుమందిర్ ప్రధాన ఆచార్యులు స్రవంతిమా, ఆచార్యులు రజినిమ,కల్పనమా, గణిత విభాగ కల్పన మా, సాహిత్యమా, పద్మమా, ఆఫ్రిన్ మా ,మదర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## భద్రాచలం మండలంలో ఉన్న ప్రధాన సమస్యలు పరిష్కరించాలి..

- ఐటిడిఎ రోడ్డు తక్షణం మరమ్మత్తులు చేపట్టాలి...
- మండలంలో అంతర్గత రహదారులు డ్రైనేజీ వ్యవస్థను పరిష్కరించాలి..
- బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవోకి వినతిపత్రం సమర్పణ..



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 19,భద్రాచలం మండలంలో ప్రధాన రహదారులపై నిత్యం వందలాదిగా వాహనాలు అలాగే ఇసుక లారీలు తిరగడం వల్ల రోడ్ల ధ్వంసం అవుతున్నాయని, పట్టణంలోని ఐటిడిఏ రోడ్డు నిత్యం వేలాది వాహనాలు కళాశాల పాఠశాల విద్యార్థులు వెళ్లే ప్రధాన రహదారి గుంటల మయంగా మరి ప్రజల ఇబ్బందులు పడుతున్నారని. ఐటీడీఏ రోడ్డు తక్షణం మరమ్మతులు చేయాలని భద్రాచలం మండల పరిధిలోని గ్రామ పంచాయతీలో అంతర్గత రహదారులు డ్రైనేజీ వ్యవస్థను పరిష్కరించాలని మీద డిమాండ్ల పరిష్కారం కొరకు భద్రాచలం మండల బి ఆర్ ఎస్ పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి బొగ్గ నారాయణకి వినతి పత్రం అందజేశారు.
ఈ కార్యక్రమంలో మండల పార్టీ కో కన్వీనర్ రేపాక పూర్ణ చంద్రరావు,సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ్ కుమార్,అయినాల రామకృష్ణ నరసింహులు, బాసిపోయిన మోహన్ రావు, కొలిపాక శివ తదితరులు ఉన్నారు

## కార్తీక మాసం వనభోజనాలు, అయిత కుటుంబం ఆధ్వర్యంలో

- ముఖ్య అతిథులుగా తాసిల్దార్ శివప్రసాద్, ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి



నవంబర్ 19, (సి కే న్యూస్) చేగుంట:చేగుంట మండల కేంద్రంలో గల ప్రముఖ సంఘ సేవకులు అయిత కుటుంబ సభ్యుల సమేతంగా నిర్వహించిన కార్తీక మాస వనభోజనాలు నిర్వహించారు, కార్యక్రమంలో చేగుంట తాసిల్దార్ శివప్రసాద్, స్థానిక ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీక మాసంలో వనభోజనాలు అంటే కుటుంబం, స్నేహితులతో కలిసి వ్యవసాయ క్షేత్రాలు,తోటలు, దేవాలయాలు, ముఖ్యంగా ఉసిరి చెట్ల కింద భోజనం చేయడం ఈ ఆచారం. ఈ వనభోజనాలు ప్రకృతితో బంధాన్ని గుర్తు చేస్తూ, ఆనందాన్ని, ఉల్లాసాన్ని పంచుతుంది. కార్తీక మాసంలో ఎక్కువగా ఉసిరి చెట్టు కింద భోజనం చేయడం చాలా పవిత్రమైనదిగాభావిస్తారని, ఉసిరి చెట్టును లక్ష్మీ స్వరూపంగా భావిస్తారని వారు ఉన్నారు,

# నూతనఇసుక ర్యాంపును ప్రారంభించిన మండల తాసిల్దార్ బాబ్జి ప్రసాద్ %డ% ఎస్సై

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**
ఇందిరమ్మ ఇండ్లకు కొరతలేకుండా ఇసుక అందించాలి...మార్కెట్ ఛైర్మన్ అంబటి.
చింతకాని మండల పరిధిలోని చిన్నమండవ గ్రామంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ భట్టివిక్రమార్క ఆదేశాల మేరకు, గౌరవ కలెక్టర్ చొరవతో నూతన ఇసుక రాంప్ ను ప్రారంభించిన. స్థానిక తహసీల్దార్ బాబ్జి ప్రసాద్ నూతన మార్కెట్ కమిటీ ఛైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు , రాంప్ కు పట్టభూమికి స్వచ్చందంగా ఇచ్చిన గ్రామ నాయకులు మరీదు లక్ష్మినారాయణ, మరీదు రామకృష్ణ గౌడ్, మరీదు నర్సింహారావు, పర్చగాని వీరబాబు ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఎటువంటి చైన్రెంచ్ లేకుండా ఇసుకను ఇస్తామని హామీఇచ్చారు... ఈకార్యక్రమంలో స్థానిక %ూ×% ఆర్ ఐ ఏకావిర్, గ్రామ సెక్రటరీ రామకృష్ణ , %ఁూ% ఉప్పలయ్య గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పర్చగాని వెంకట్రాములు, మండల సేవాదళ్ అధ్యక్షులు పర్చాగాని సతీష్, సీనియర్ నాయకులు మరీదు రామకృష్ణ గౌడ్, మోచర్ల చంద్రశేఖర్, పర్చాగాని సీతయ్య, వలపట్ల రమేష్, ట్రాక్టర్ ఓనర్స్, ఇసుక లేబర్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు,



ఈసందర్భంగా తహసీల్దార్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వచ్చి సకాలంలో కూపన్స్ తీసుకోవాలన తెలిపారు

# రైతులు పండించే పంటలకు పెట్టుబడి సాయం


## ఖరీఫ్ సీజన్లో పెట్టుబడి సహాయంగా రెండవ విడతలో అన్నదాత సుఖీభవ పథకం.





**సబ్బవరం సి కే న్యూస్ నవంబర్ 19:** రైతులు పండించే పంటలకు పెట్టుబడి సాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ – పి.యం కిసాన్ పథకాన్ని అమలు చేస్తోందని జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి అన్నారు. బుధవారం మధ్యాహ్నం సబ్బవరం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ రెండవ విడత నిధులు విడుదల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు పాల్గొన్నారు. ముందుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ ప్రసంగాలను వీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సాగు భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి అటవీ భూమి సాగుదారు కుటుంబాలకు అన్నదాత సుఖీభవ -పి.ఎం కిసాన్ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం 14,000 రూపాయలు, పీఎం కిసాన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం 6,000 రూపాయలు కలిపి సంవత్సరానికి 20,000 చొప్పున పెట్టుబడి సహాయం రైతులకు అందజేస్తామన్నారు. సూపర్ 6 కార్యక్రమంలో భాగంగా ఈరోజు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చే 21 వ విడతగా పిఎం కిసాన్ నిధులు 2,000 చొప్పున, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చే అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రెండవ విడతగా 5,000/- రూపాయలు కలిపి మొత్తం 7,000/- రూపాయలు, జిల్లాలో 2,42,480 మంది రైతుల ఖాతాలో రూ 158.4 కోట్లు జమ చేయడం జరిగిందన్నారు. వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించే విధంగా వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా 2025- 26 సంవత్సరం గాను 50% రాయితీ పై వివిధ రకాల వ్యక్తిగత వ్యవసాయ పనిముట్లు రైతులకు రాయితీతో పారదర్శకంగ అందజేసామన్నారు. ఈ వ్యవసాయ యాంత్రికరణ ను ప్రతి రైతు సద్వినియోగం పరుచుకునే లాగా ఉండాలని అలాగే అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. స్థానిక శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ రైతు సోదర, సోదరీ మణులకు చేతులెత్తి నమస్కారం తెలుపుతూ రైతే రాజు కావాలని అని కొనియాడారు. అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ రెండవ విడత నిధులు కింద పెందుర్తి నియోజక వర్గంలో 18,606 మంది లబ్ధిదారులు గాను 12.35 కోట్ల రూపాయలు నిధులు రైతులు బ్యాంక్ ఖాతాలలో జమ చేయడం జరుగుతుందన్నారు. ఖరీఫ్ సీజన్లో పెట్టుబడి సహాయంగా అన్నదాత సుఖీభవ పథకం ఉద్దేశం అన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రెండవ విడతలో అర్హత గల ప్రతి రైతుకు రూ.7,000 జమ చేసిందన్నారు. మూడు విడతల్లో రూ.20,000 రైతులు ఖాతాలకు జమ చేయడల జరుగుతుందన్నారు. పొలం పిలుస్తుంది కార్యక్రమం కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ బృహత్తర కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభించాం. వ్యవసాయ అనుబంధ శాఖలో పరిజ్ఞానం రైతులకు అందిస్తూ క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలను పరిష్కరించుకోవడానికి ప్రతి మంగళ, బుధవారాల్లో రెండు రోజులు రెండు గ్రామాలు చొప్పున రబీ లో 4 నెలలు నిర్వహిస్తున్నాం అన్నారు. అనంతరం జిల్లా, పెందుర్తి నియోజకవర్గం స్థాయి రెండు నమూనా చెక్కు లను జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి స్థానిక శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు రైతులకు అందజేశారు.

నియోజకవర్గల వారిగా లబ్ధిదారులు వివరాలు.
అనకాపల్లి నియోజకవర్గం లోని 22,300 లబ్ధిదారులకు రూ.14.6 కోట్లు.
చోడవరం నియోజకవర్గం లోని 51,260 లబ్ధిదారులకు రూ. 33.5 కోట్లు.
మాడుగుల నియోజకవర్గం లోని 45,340 లబ్ధిదారులకు రూ.29.7 కోట్లు.
నర్సీపట్నం నియోజకవర్గం లోని 35,040 లబ్ధిదారులకు రూ. 23.1 కోట్లు.
పాయకరావు పేట నియోజకవర్గం లోని 39,300 లబ్ధిదారులకు రూ. 25.6 కోట్లు.
పెందుర్తి నియోజకవర్గం లోని 15,480 లబ్ధిదారులకు రూ.10.1 కోట్లు.
యలమంచిలి నియోజకవర్గం లోని 33,760 లబ్ధిదారులకు రూ. 21.9 కోట్లు.
జిల్లాలో మొత్తం 2,42,480 లబ్ధిదారులకు రూ. 158.4 కోట్లు 2 వ విడత అన్నదాత సుఖీభవ, 21 వ విడత కిసాన్ నిధులు రైతుల బ్యాంక్ ఖాతాలలో జమ చేసినట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలొ జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త, సహాయ సంచాలకులు ఎం. ఆశాదేవి, సి.హెచ్ సుబ్రహ్మణ్యం, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు రమామణి, అనిత, తహసీల్దార్ చిన్ని కృష్ణ, ఎంపీడీఓ పద్మజ, ఎం.పి.పి బి.సూర్య కుమారి, స్థానిక ప్రజా ప్రతినిధులు, పెద్ద ఎత్తున రైతులు, మహిళలు, వ్యవసాయ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# విశాఖలో 50 అంతస్తుల 'ఐకానిక్ టవర్'



**విశాఖపట్నం, సి కే న్యూస్ నవంబర్ 19:**మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్ మెంట్ అథారిటీ భారీ అభివృద్ధి ప్రాజెక్టులు ప్లాన్ చేస్తోంది. నగరాన్ని అంతర్జాతీయ స్థాయి బే సిటీగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటోంది. కైలాసగిరిలో 87 ఎకరాల్లో 50 అంతస్తుల 'ఐకానిక్ టవర్' నిర్మాణాన్ని వి.ఎం.ఆర్.డి.ఏ ప్రకటించింది. అలాగే కొత్తవలసలో 120 ఎకరాల థీమ్ ఆధారిత టౌన్ షిప్ ను కూడా అభివృద్ధి చేయనుంది. మంత్రి నారాయణ ఆదేశాల మేరకు ఈ ప్రాజెక్టులు వేగంగా ముందుకు సాగుతున్నాయి. కైలాసగిరి పర్వతపు దిగువ భాగంలో భారీగా జరుగనున్న అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా 87 ఎకరాల్లో 50 అంతస్తుల ఐకానిక్ టవర్ నిర్మాణం ప్రధాన ఆకర్షణగా మారనుంది. ఈ టవర్ టూరిజం, రియల్ఎస్టేట్ మరియు కమర్షియల్ అవకాశాలను పెంచడానికి రూపొందించబడింది. వి.ఎం.ఆర్.డి.ఏ ప్రకారం, ఈ ప్రాజెక్టు విశాఖను మియామీ లాంటి బే సిటీగా మార్చేందుకు కీలకమైనది. టవర్లో లగ్జరీ రెసిడెన్షియల్ అపార్ట్ మెంట్లు, క్లబ్హౌస్, జాగింగ్ %డ% సైక్లింగ్ ట్రాక్స్, స్విమ్మింగ్ పూల్ వంటి సౌకర్యాలు ఉంటాయి. ఈ టవర్ ప్రాజెక్టు గురించి కొంత గందరగోళం కూడా ఏర్పడింది. కొందరు దీన్ని మధురవాడ లోని 4.07 ఎకరాల్లో ప్రణాళికాబడిన మరో 50 అంతస్తుల రెసిడెన్షియల్ టవర్తో కలిపి చూస్తున్నారు. అయితే, కైలాసగిరి ప్రాజెక్టు ప్రత్యేకంగా టూరిజం బూస్ట్ కు దృష్టి సారించినదని వి.ఎం.ఆర్.డి.ఏ స్పష్టం చేసింది. ఈ టవర్ నిర్మాణం పూర్తయితే, ఆంధ్రప్రదేశ్ లోని అత్యున్నత రెసిడెన్షియల్ భవనాల్లో ఒకటిగా మారనుంది. ప్రాజెక్టు పబ్లిక్-ప్రైవేట్ పార్ట్నర్షిప్ (పీపీపీ) మోడల్లో అమలవుతుంది, రెండు నెలల్లోపు ఆర్ఎఫ్పి (రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్) జారీ చేస్తామని అధికారులు ప్రకటించారు.
కొత్తవలస గ్రామంలో 120 ఎకరాల్లో థీమ్ ఆధారిత సిటీ, టౌన్షిప్ అభివృద్ధి కూడా ఈ రోజుల్లో దృష్టికి వచ్చింది. ఇది వి.ఎం.ఆర్.డి.ఏ ప్రణాళికల్లో చేరిన నాలుగు థీమ్ ఆధారిత టౌన్ షిప్ లలో ఒకటి. మొత్తం 500 ఎకరాలకు పైగా విస్తరించిన ఈ ప్రాజెక్టులు ఐటీ, ఇన్నోవేషన్, హెల్త్, వెల్ నెస్, నాలెడ్జ్, ఎడ్యుకేషన్, టూరిజం, కల్చర్, లాజిస్టిక్స్, ట్రేడ్, ఈకో-రెసిలియెన్స్ వంటి థీమ్ల పై ఆధారపడి రూపొందుతాయి. కొత్తవలస లోని ఈ టౌన్షిప్ ఐటీ, ఇన్నోవేషన్ థీమ్ కు ప్రాధాన్యత ఇస్తుందని అంచనా. వాక్-టు-వర్క్ కల్చర్ను ప్రోత్సహించడం, స్మార్ట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, పర్యావరణ స్థిరత్వం, రెన్యూవబుల్ ఎనర్జీ, ఇంటిగ్రేటెడ్ వాటర్ మేనేజ్మెంట్ వంటివి ఉంటాయి. ప్రాథమిక దశలోనే ఉన్నప్పటికీ, వచ్చే ఆరు నెలల్లో పట్టాలెక్కించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# నిరుపేద మహిళలకు ఆర్థిక స్వావలంబన

● పవిత్ర దూబే, హెచ్ ఆర్ హెడ్, యునైటెడ్ వే ముంబై






**విశాఖపట్నం, సి కే న్యూస్ నవంబర్ 19:**నిరుపేద మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పిస్తున్నాం అని యునైటెడ్ వే ముంబై సంస్థ హెచ్ ఆర్ హెడ్ పవిత్ర దూబే అన్నారు. బుధవారం ఉదయం రైల్వేస్టేషన్ కు చేరువ లోని ఒక హెటల్ వద్ద నిరుపేద, ఒంటరి మహిళలు 64 మందికి కుట్టు మిషనులు, హాట్ బాక్స్ లు, ఇడ్లీ పాత్రలు, తోపుడు బళ్ళు, ప్రింటర్లు, రుబ్బు మిషన్లు తదితర మైనవి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు, ప్రధానంగా బాధిత ఒంటరి మహిళలకు ఆర్థికంగా నిలదొక్కుకుని జీవించడానికి తమ సంస్థ కృషి చేస్తోంది అన్నారు. యునైటెడ్ వే ముంబై నేతృత్వంలో, హిర నందిని ఫైనాన్షియల్ సర్వీసెస్ ఆర్థిక సహాయం తో ఈ కార్యక్రమం నిర్వహించామని పేర్కొన్నారు. మరింత మంది నిరుపేద ఒంటరి మహిళలను ఆదుకునేందుకు తమ సంస్థ కృషి చేస్తోంది అని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజినెస్ హెడ్ విశ్వనాథ్, హెచ్ ఆర్ మేనేజర్ అనీల్, యునైటెడ్ వే ముంబై సంస్థ మేనేజర్ చిన్మయ్, ప్రోజెక్ట్ ఇన్ చార్జి ఎం భాస్కర్ రావు, స్వాంతన సంస్థ ప్రతినిధి, మాస్టర్ ట్రైనర్ ప్రజ్ఞాన్ కుమార్, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం, విశాఖపట్నం లోని శ్రామిక వాడలకు చెందిన పలువురు మహిళా లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బ్యాంక్ సేవల్లో లంచ్ బ్రేక్ పేరు తో కౌంటర్లను మూసివేయడానికి వీలులేదు.




**ఇంటర్నెట్ సి కే న్యూస్ నవంబర్ 19:**భారతీయ రిజర్వు బ్యాంక్ (ఆర్బీఐ) నిబంధనల ప్రకారం ప్రభుత్వ, ప్రైవేట్ లేదా సహకార బ్యాంకుల్లో భోజనం కోసం ఎలాంటి నిర్ణీత సమయం లేదు. భోజన సమయంలో కౌంటర్లన్నీ ఒకేసారి మూసివేయ కూడదు. విధుల్లో ఉన్న సిబ్బందిలో ఎవరో ఒకరు రొటేషన్ పద్ధతిలో కస్టమర్లకు తప్పనిసరిగా సేవలు అందించాల్సి ఉంటుంది.
ఒకప్పుడు బ్యాంకుల్లో ఈ లంచ్ బ్రేక్ ఉండేది కానీ ప్రస్తుతం ఇది చెల్లదు.
ఒకవేళ ఏ బ్యాంకులో నైనా లంచ్ బ్రేక్ పేరు చెప్పి ఇబ్బంది పెడితే వినియోగదారులు ఆర్బీఐ కస్టమర్ కేర్కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చు.

# అన్నదాత సుఖీభవ

# స్వాములకు బిక్ష ఏర్పాటు చేసిన టీడీపీ నేత వెంకటేష్



**నక్కపల్లి, సి కే న్యూస్** :మండల కేంద్రం నక్కపల్లి లో బుధవారం అయ్యప్ప, శివ మాలధారణ చేసిన స్వాములకు పాయకరావుపేట టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, దాట్ల జగన్నాథ రాజు దంపతులు బిక్ష ఏర్పాటు చేసారు. స్థానిక సుబ్బిరామిరెడ్డి కల్యాణ మండపంలో గత కొని రోజులుగా స్వాములకు దాతల సహకారం తో బిక్ష ఏర్పాటు చేస్తున్నారు. దీనిలో భాగంగా సుమారు 100మంది స్వాములకు వెంకటేష్ అన్న సమారాధన చేసారు. భక్తుల తరపున వెంకటేష్ దంపతులని శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమం లో శ్రీపాద ప్రణవ్ రామ్, డి.వి రామారావు, ఆచంట రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# రెండు విడతలుగా ఇందిరమ్మ చీరలు

మొదటి పేజీ తరువాయి

భూ సంస్కరణలతో పేదలకు భూ పంపిణీ చేశారని గుర్తుచేశారు. పాకిస్తాన్?ను విడగొట్టి బంగ్లాదేశ్?ను ఏర్పాటు చేశారని, ప్రపంచ దేశాల బెదిరింపులకు ఇందిరమ్మ భయపడలేదని సీఎం రేవంత్ తెలిపారు. ఇందిరా గాంధీ స్ఫూర్తితో రాష్ట్రంలో ప్రజా పాలన చేస్తున్నామని, మహిళలకు స్థానిక సంస్థల్లో ప్రాతినిథ్యం ఇస్తున్నామని సీఎం చెప్పారు. వెయ్యి ఆర్టీసీ బస్సులకు మహిళలను ఓనర్లను చేశామని గుర్తుచేశారు. ఇందిరా గాంధీ పాలన దేశానికి దిక్సూచి అని సీఎం రేవంత్ కొనియాడారు.

వైఎస్ఆర్ హయంలో 25 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టించారని, డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని చెప్పి బీఆర్ఎస్ మోసం చేసిందని సీఎం విమర్శించారు. రాష్ట్రంలో 4 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నామని, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మహిళలను భాగస్వామ్యులను చేస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు.

65 లక్షల చీరలను గ్రామీణ ప్రాంతాల ప్రజలకు పంపిణీ చేస్తామని, డిసెంబర్ 9 వరకూ ఇంటింటికీ చీరల పంపిణీ కొనసాగిస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మార్చి ఫస్ట్ నుంచి 8 వరకూ రెండో విడతలో చీరల పంపిణీ ఉంటుందని, రెండో విడతలో 35 లక్షల చీరలను పట్టణాల్లో పంపిణీ చేస్తామని సీఎం రేవంత్ తెలిపారు.

# సొంత పార్టీ నేతల వల్లే.. జూబ్లీహిల్స్ ఓడిపోయాం

సొంత పార్టీలోని కొందరి తీరు వల్లే జూబ్లీహిల్స్ లో ఓటమి పాలయ్యామని, కొందరు కాంగ్రెస్ కోవర్టులుగా పనిచేశారని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు కొందరు కార్యకర్తలు చెప్పారు. తెలంగాణ భవన్ లో జూబ్లీహిల్స్ ఓటమిపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు కార్యకర్తలు ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్ట తెలిసింది. స్థానిక నేతలు, జిల్లాల నుంచి వచ్చిన బీఆర్ఎస్ నేతల మధ్య సమన్వయ లోపం కూడా ఓటమికి కారణమని చెప్పినట్టు సమాచారం. స్థానిక జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ నేతలు బైపోల్స్ ను పెద్దగా పట్టించుకోలేదని చెప్పారు. నియోజకవర్గంలో ద్వితీయ శ్రేణి నేతలు కరువయ్యారని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పోల్ మేనేజ్మెంట్ ను ఎదుర్కోలేకపోవటం కూడా ఓటమికి కారణమని చెప్పుకొచ్చారు.

మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ లో కుట్ర పూరితంగా దొంగ ఓట్లు రాయించి అక్రమాలకు పాల్పడ్డారని అన్నారు. తండ్రి చనిపోయినా కూడా హరీశ్ రావు ఒక్క నిమిషం కూడా వృధా చేయకుండా పార్టీ కోసం పనిచేశారని ప్రశంసలు కురిపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయిన వెంటనే బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడతామని చెప్పారు. ఆ తర్వాత సంస్థాగత నిర్మాణం చేపడతామని అన్నారు. బూత్ ల వారీగా పటిష్టంగా కమిటీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. ఎంత అధికార దుర్వినియోగానికి పాల్పడి గెలిచారో రేవంత్ రెడ్డి అంతరాత్మకు తెలుసన్నారు.

జీహెచ్ఎంసీ, ఇతర ఎన్నికలకు సిద్ధంగా ఉందామని పిలుపునిచ్చారు. అందరమూ కలిసి కేసీఆర్ ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని అన్నారు. సమావేశంలో జూబ్లీహిల్స్ అభ్యర్థి మాగంటి సునీత, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ.. హైదరాబాద్‌కు కేంద్ర మంత్రి శుభవార్త

ఐ:భాగ్యనగర మెట్రో రైల్ విస్తరణ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరిసగం ఖర్చును భరించుకోవాలని యోచిస్తున్నట్టు కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ తెలిపారు. హైదరాబాద్‌లో అదనంగా 160 కిలోమీటర్ల మేర మెట్రో లైన్లను నిర్మించేందుకు తెలంగాణ ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు అందినట్లు ఆయన వెల్లడించారు.

మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన దక్షిణాది రాష్ట్రాల

పట్టణాభివృద్ధి మంత్రులు, అధికారుల ప్రాంతీయ సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం తెలంగాణ ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, ఏపీ పురపాలక శాఖ మంత్రి నారాయణతో కలిసి ఖట్టర్ విలేకరులతో మాట్లాడారు. "మెట్రో విస్తరణ ప్రతిపాదనల సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నాం. ఏ లైన్లకు ఆమోదం తెలపాలనే దానిపై మార్చి నాటికి కేంద్రం నిర్ణయం తీసుకుంటుంది" అని ఖట్టర్ స్పష్టం చేశారు.

ప్రస్తుతం ఎల్ అండ్ టీ భాగస్వామ్యంతో ఉన్న హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం టేకోవర్ చేసేందుకు ప్రాథమికంగా అంగీకారానికి వచ్చిన నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో మెట్రోను విస్తరించడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన అన్నారు.

**విశాఖ, విజయవాడ మెట్రోలు, అమరావతి అభివృద్ధి**

ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో కూడా మెట్రో ప్రాజెక్టులకు డిమాండ్ ఉందని మనోహర్ లాల్ ఖట్టర్ తెలిపారు. ఆ ప్రతిపాదనలను కూడా పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు. అమరావతిని ప్రధాన నగరంగా అభివృద్ధి చేసే ఆలోచన కూడా కేంద్రానికి ఉందని, ప్రస్తుత ప్రణాళికల ఆధారంగా అవసరమైన నిధులు అందిస్తామని హామీ ఇచ్చారు.

**మూసీ ప్రక్షాళనకు కేంద్రం చేయూత**

మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం సమర్పించిన ప్రతిపాదనలపైనా ఖట్టర్ మాట్లాడారు. "మొదటి దశలో 9 కిలోమీటర్ల మేర రివర్‌ఫ్రంట్ అభివృద్ధి చేస్తాం. నీటి నాణ్యతను పర్యవేక్షించేందుకు ప్రతి 5 కిలోమీటర్లకు ఒక మురుగునీటి శుద్ధి కేంద్రం (ఎస్‌టీపీ) ఏర్పాటుకు ఆమోదం తెలిపాం. మూసీ ప్రక్షాళనకు అమృత్ పథకం, అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యూసీఎఫ్) ద్వారా నిధులు సమకూరుస్తాం" అని వివరించారు. ఇదే సమయంలో, పట్టణాభివృద్ధికి కేటాయించిన నిధులను రాష్ట్రాలు సక్రమంగా ఎందుకు వినియోగించుకోవడం లేదని అధికారులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మూసీ నది నీటి నాణ్యతను పరీక్షించేందుకు ఒక టెస్టింగ్ ల్యాబొరేటరీకి ఆమోదం లభించిందని, హైదరాబాద్ మెట్రోకు 50:50 వాటా పద్ధతిపై చర్చలు జరిగాయని ధ్రువీకరించారు.

# తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అరెస్టు

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను పోలీసులు అరెస్టు చేశారు. హైదరాబాద్ నగరంలోని నాంపల్లిలో గల సింగరేణి భవన్ వద్ద ఆందోళనకు దిగిన కవితను అదుపులోకి తీసుకున్నారు. సింగరేణి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కవిత సింగరేణి భవన్ ఎదుట బైఠాయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, డిపెండెంట్ ఉద్యోగులను పునరుద్ధరించాలని ఆమె అన్నారు.

సింగరేణి సమస్యలను పరిష్కరించలేని అసమర్థ ప్రభుత్వమని ఆమె విమర్శించారు. కార్మికుల కోసం మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో కవితతో పాటు బైఠాయించిన వారిని పోలీసులు అదుపులోకి తీసుకుని నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సింగరేణి భవన్‌ను కవిత ముట్టడిస్తుందన్న సమాచారంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# రైతులు కాలర్ ఎగరేసుకునేలా చేస్తా

వ్యవసాయ రంగంలో వినూత్న మార్పులు తెస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునా యుడు వెల్లడించారు. రైతులు పాత విధానాలను విడనాడి.. నూతన ఒరవడితో పంటలు సాగు చేసేలా ప్రోత్సాహకాలు అందిస్తామని తెలిపారు. పంచ సూత్రాల అమలుతో రైతులు కాలర్ ఎగరేసుకుని తిరిగేలా చేస్తామని హామీ ఇచ్చారు. వైఎస్సార్ కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రి మండలంలో 'పీఎం కిసాన్- అన్నదాత సుఖీభవ' కింద రెండో విడత నిధులను ముఖ్యమంత్రి బుధవారం విడుదల చేశారు. తొలుత కోయంబత్తూరు నుంచి ప్రధాని నరేంద్రమోదీ పాల్గొన్న ఈ కార్యక్రమాన్ని ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా రైతులతో కలిసి వీక్షించారు. అనంతరం రెండో విడతగా ఒక్కొక్కరికి రూ.7వేల చొప్పున

రూ.3,315 కోట్లను 46,85,838 మంది రైతుల బ్యాంకు ఖాతాలకు ముఖ్యమంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడారు.'ఇప్పటివరకు రెండు విడతల్లో రూ.14 వేలు జమచేశాం. మూడోవిడతగా మరో రూ.6వేలు చెల్లిస్తాం. దీంతో ఏడాదికి రూ.20వేల సాయం అందుతుంది. వైకాపా పాలనలో ఆర్థిక విధ్వంసం జరిగి రాష్ట్రానికి ఇబ్బందులు తలెత్తినా హామీలు అమలు చేస్తున్నాం' అని సీఎం చంద్రబాబు అన్నారు. 'రైతులంతా సాగులో సాంకేతికతను వినియోగించాలి. ఇందుకు పలు విధానాలు తీసుకొస్తాం. కేంద్రం, రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్లు రైతుల కోసం పనిచేస్తున్నాయి. దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్నాం. మరింతగా విస్తరించి పురుగు మందుల అవశేషాలు లేని పంటలను సాగు చేసి ప్రపంచ దేశాలకు ఎగుమతి చేద్దాం. రాయలసీమ ఎడారి అవుతుందన్నారు. రాయలసీమ ప్రజల్లో ఆశలు చిగురింపజేసిన వ్యక్తి ఎన్టీఆర్. ఎన్ని ఇబ్బందులు వచ్చినా నదుల అనుసంధానం పూర్తిచేస్తా. రాష్ట్రంలో అన్ని ప్రాజెక్టులు, చెరువులు నీటితో కళకళలాడుతున్నాయి. ఉచిత విద్యుత్తుకు ఏటా రూ.10వేల కోట్లు వెచ్చిస్తున్నాం. జలవనరులు బాగా ఉన్నందున రూ.5వేల కోట్ల వరకు ఆదా అవుతాయి. వీటిని రైతుల కోసం వెచ్చిస్తాం' అని చంద్రబాబు తెలిపారు.

**రైతు రవి అందించిన గొర్రెపిల్లతో**
**పురుగున్న మొక్కకే మందు**

'తుపాను సమయంలో సాంకేతికతను వినియోగించడంతో ప్రాణ, ఆస్తినష్టాన్ని తగ్గించాం. గ్రీన్ ఎనర్జీ వినియోగం పెంచుతాం. రైతులు రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందుల వినియోగం తగ్గించాలి. వరికి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి. వైకాపా ప్రభుత్వం భూసార పరీక్షల్ని సైతం ఆపేసింది. శాటిలైట్ ద్వారా భూసార పరీక్షలు చేసే సాంకేతిక పరిజ్ఞానం తెస్తున్నాం. డ్రోన్‌లో కెమెరా అమర్చి పురుగున్న మొక్కకే క్రిమిసంహారక మందు చల్లేలా సాంకేతికత తీసుకొస్తాం' అని సీఎం తెలిపారు. భూమిలో, వాతావరణంలో తేమ శాతాన్ని లెక్కించి పంటకు నీటి తడులు ఇచ్చేలా సాంకేతికత తీసుకొస్తాం. పంట సాగు నుంచి మార్కెటింగ్ వరకు వ్యవస్థను అనుసంధానం చేస్తాం. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని ప్రధాని మోదీని కోరతా. ద దీనిపై ఇప్పటికే నివేదిక ఇవ్వాల్సి ఉండగా అందలేదు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తాం. గుజ్జు పరిశ్రమలు తీసుకొస్తున్నాం. మార్కెటింగ్, లాజిస్టిక్ వ్యవస్థలను బలోపేతం చేసి రైతుల్ని అన్ని రకాలుగా ఆదుకుంటాం' అని చంద్రబాబు హామీ ఇచ్చారు. అనంతరం పంట పొలాలకు చేరుకుని రైతులతో ముఖాముఖి మాట్లాడారు. తోటల్లోకి వెళ్లి ఉద్యాన పంటల సాగును పరిశీలించారు. ప్రకృతి సేద్య విధానాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. మహిళా కూలీలతో ముచ్చటించారు. అంతకు ముందు రైతులతో కలిసి చెట్టు కింద రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి, తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసులరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి, కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## బీహార్ ఎన్డీయే శాసనసభాపక్ష నేతగా నితీశ్ కుమార్ ఖరారు

ఎన్డీయే శాసనసభా పక్ష నేతగా నితీశ్ కుమార్ ఎన్నికయ్యారు. ఎన్డీయే శాసనసభా పక్ష సమావేశంలో ఎమ్మెల్యేలు నితీశ్‌ను కూటమి నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మరికాసేపట్లో గవర్నర్‌ను కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన లేఖ సమర్పించనున్నారు. నితీశ్ కుమార్ రేపు పదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉంది. పాట్నాలోని గాంధీ మైదానంలో ఆయన ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరగనుంది. ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి 200కు పైగా స్థానాల్లో విజయం సాధించింది. ఎన్డీయే కూటమిలో భాగమైన బీజేపీ 89 స్థానాల్లో, జేడీయూ 85 స్థానాల్లో, ఎల్జేపీ (పాశ్వాన్) 19 స్థానాల్లో గెలుపొందాయి. ప్రతిపక్ష మహాఘట్‌బంధన్ ఈ ఎన్నికల్లో పరాజయం పాలైంది. జేడీయూ 25 స్థానాల్లో గెలుపొంది ప్రతిపక్ష హోదాను నిలబెట్టుకుంది.

## ఏబీసీ న్యూస్ లైసెన్సును రద్దు చేస్తా

మొదటి పేజీ తరువాయి

అని అడిగారు.

సల్మాన్‌ను ఉద్దేశించి.. 'జర్నలిస్టు ఖషోగ్గీని మీరే హత్య చేయించారని అమెరికా నిఘా వర్గాలు నిర్ధారణకు వచ్చాయి.. ఈ సమయంలో మీరు అధ్యక్షుడి కార్యాలయంలో ఉండటంపై సెప్టెంబరు 11 బాధితులు ఆగ్రహంగా ఉన్నారు.. మిమ్మల్ని అమెరికన్లు ఎందుకు నమ్మాలి..' అని ప్రశ్నించారు.

**అదే ప్రశ్నను అధ్యక్షుడికీ సంధించారు.**

ట్రంప్ సమాధానమిస్తూ.. సౌదీ అరేబియాలో తన కుటుంబ వ్యాపారాలను సమర్థించుకున్నారు. ఖషోగ్గీ హత్యలో అమెరికా నిఘా విభాగం ఇచ్చిన నివేదికను తోసిపుచ్చారు. యువరాజు సల్మాన్ స్పందిస్తూ.. ఖషోగ్గీ హత్య బాధాకరమని, పెద్ద తప్పిదమని పేర్కొన్నారు. అనంతరం ట్రంప్ స్పందిస్తూ విలేకరిపై విరుచుకుపడ్డారు. 'ఏబీసీ న్యూస్ లైసెన్సును వెనక్కి తీసుకోవాలని ఆలోచిస్తున్నా. ఎందుకంటే మీవన్నీ ఫేక్ న్యూస్. మీరు 97శాతం ట్రంప్‌పై వ్యతిరేకతతో ఉంటారు. ఎన్నికల్లో నేను భారీ మెజారిటీతో గెలిచానంటే మీవన్నీ నమ్మదగిన వార్తలు కావని అర్థం' అని వ్యాఖ్యానించారు. అమెరికాకు నాటోయేతర అతి పెద్ద మిత్ర దేశంగా సౌదీ అరేబియాను పరిగణిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఇరుదేశాల మధ్య రక్షణ, వాణిజ్య, భద్రతా సహకారాన్ని పెంపొందిస్తామని వెల్లడించారు.

## మారేడుమిల్లిలో మరో ఎన్‌కౌంటర్

మొదటి పేజీ తరువాయి

ఎన్‌కౌంటర్‌లో హతమైన నంబాల కేశవరావు (బస్వరాజ్) వద్ద గార్డు కమాండర్‌గా పనిచేసిన జ్యోతి ఎలియాస్ సరితతో పాటు మరో ఐదుగురు ఏరియా కమిటీ సభ్యులు ఈ ఎదురుకాల్పుల ఘటనల్లో మరణించారు. వీరిలో టెక్ శంకర్‌ది శ్రీకాకుళం జిల్లా కాగా మిగిలిన ఆరుగురు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందినవారు. టెక్ శంకర్, జ్యోతి మినహా చనిపోయిన మిగతా ఐదుగురు మావోయిస్టుల పేర్లను పోలీసులు అధికారికంగా ప్రకటించలేదు. ఆ ఐదుగురూ ఛత్తీస్‌గఢ్‌లోని జగరగొండ ఏరియాలో క్రియాశీలకంగా వ్యవహరించారని తెలుస్తోంది. అక్కడ పోలీసు ఆపరేషన్లు, నిర్బంధం పెరగటంతో.. ఏవోబీలో తలదాచుకునేందుకు ఇక్కడికి వచ్చినట్లు నిఘా వర్గాలు గుర్తించాయి.

**కొనసాగుతున్న కూంబింగ్**

మంగళవారం జరిగిన ఎదురుకాల్పుల ఘటన నుంచి దాదాపు 19 మంది మావోయిస్టులు తప్పించుకున్నారని, వీరిలో కొందరు కీలకనేతలు ఉన్నారని భద్రతా బలగాలు గుర్తించాయి. వారి కోసం 'ఆపరేషన్ సంభవ్' పేరిట పోలీసులు, కేంద్ర బలగాలు అన్ని వైపుల నుంచి విస్తృతంగా కూంబింగ్ చేపట్టాయి. ఈ క్రమంలో మారేడుమిల్లికి 7.5 కి.మీ దూరంలోని జీఎంవలస అటవీ ప్రాంతంలో బుధవారం వేకువజామున కొందరు మావోయిస్టులు భద్రత బలగాలకు ఎదురుపడ్డారు. 5 నుంచి 5.45 గంటల మధ్య ఇరుపక్షాల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మరణించారు. ఈ విషయాన్ని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ బుధవారం రంపచోడవరంలో ధ్రువీకరించారు. ఘటనా స్థలం నుంచి ఏకే47 రైఫిళ్లు-2, ఏకే47 మ్యాగజైన్లు-5, ఏకే47-72 రౌండ్లు, ఎస్‌బీబీఎల్ గన్లు-5, డిటోనేటర్లు, కార్డక్స్ వైర్లు స్వాధీనం చేసుకున్నారు. మరో 12 మంది తప్పించుకున్నారని పోలీసులు భావిస్తున్నారు.

**వాసు, అనిత, షమ్మీ, లోకేశ్, సురేష్, జ్యోతి**
**ప్రాథమిక సమాచారం మేరకు మృతులు వీరే**

1. మెట్టూరు జోగారావు ఎలియాస్ టెక్ శంకర్- స్వస్థలం: శ్రీకాకుళం జిల్లా వజ్రపుకొత్తూరు మండలం బాతుపురం గ్రామం

**ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు. టెక్నికల్ టీమ్ ఇన్‌ఛార్జి.**

2. జ్యోతి ఎలియాస్ సరిత- స్వస్థలం: కిస్టారం ప్రాంతం, సుక్మా జిల్లా, ఛత్తీస్‌గఢ్ డివిజనల్ కమిటీ సభ్యురాలు. దివంగత నంబాల కేశవరావుకు గార్డ్ కమాండర్‌గా పనిచేశారు.

**3. సురేష్ ఎలియాస్ రమేష్- స్వస్థలం: ఛత్తీస్‌గఢ్**

ఏరియా కమిటీ సభ్యుడు, జగరగొండ ఏరియా కమిటీలో క్రియాశీలక వ్యక్తి.

**4. లోకేశ్ ఎలియాస్ గణేశ్- స్వస్థలం: ఛత్తీస్‌గఢ్**

ఏరియా కమిటీ సభ్యుడు, జగరగొండ ఏరియా కమిటీ మిలీషియా కమాండర్. పార్టీ అగ్రనేత కటకం సుదర్శన్‌కు గార్డ్‌గా పనిచేశారు.

**5. సైను ఎలియాస్ వాసు- స్వస్థలం: ఛత్తీస్‌గఢ్**

ఏరియా కమిటీ సభ్యుడు, జగరగొండ ఏరియా డిప్యూటీ కమాండర్.

**6. అనిత- స్వస్థలం: ఛత్తీస్‌గఢ్**

ఏరియా కమిటీ సభ్యురాలు. జగరగొండ ఏరియాలో క్రియాశీలక సభ్యురాలు.


**7. షమ్మి- స్వస్థలం: ఛత్తీస్‌గఢ్**

ఏరియా కమిటీ సభ్యురాలు. జగరగొండ ఏరియాలో క్రియాశీలకంగా వ్యవహరించారు.

**'ఆపరేషన్ సంభవ్' కొనసాగిస్తాం**

ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాల ఆపరేషన్లు, నిర్బంధం పెరిగిపోవటంతో కొన్నాళ్ల కిందట ఏవోబీలో అడుగుపెట్టిన మావోయిస్టులు.. మారేడుమిల్లి పరిసర అటవీ ప్రాంతంలో తిరుగుతున్నట్లు గుర్తించాం. వారి కోసం మూడు రోజులుగా ముమ్మరంగా కూంబింగ్ నిర్వహిస్తున్నాం. బుధవారం జరిగిన ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మరణించారు. భద్రత బలగాలకు ఎలాంటి నష్టం వాటిల్లలేదు. తప్పించుకుని పారిపోయిన మిగిలినవారి కోసం 'ఆపరేషన్ సంభవ్' కొనసాగిస్తాం. మావోయిస్టు పార్టీ సీనియర్ క్యాడర్ నాయకుల్ని కోల్పోయింది. ఏపీ నుంచి ఎలాంటి రిక్రూట్‌మెంట్లు లేవు. ఛత్తీస్‌గఢ్ నుంచి ఇక్కడకు తీసుకొస్తున్నారు. ఎన్‌కౌంటర్‌లో చనిపోయినవారి మృతదేహాలను వారి కుటుంబసభ్యులకు అప్పగిస్తాం.

# శాశ్వత వరద రహిత నగరంగా అమరావతి



అమరావతిని శాశ్వత వరద రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రణాళికలు రచించింది. అందులో భాగంగా రూ. 2062 కోట్ల అంచనా వ్యయంతో.. గతంలోనే వరద నిర్వహణ పనుల డిజైన్లకు ఆమోదం తెలిపింది. తాజాగా, రూ. 595 కోట్ల వ్యయంతో చేపట్టనున్న రెండో పంపింగ్ స్టేషన్ నిర్మాణానికి టెండర్లు ఆహ్వానించింది. 8,400 క్యూసెక్కుల గరిష్ఠ సామర్థ్యంతో దీన్ని నిర్మించనున్నారు. గతంలో మొదటి పంపింగ్ స్టేషన్‌ను ఉండవల్లి ప్రాంతంలో నిర్మించిన సంగతి తెలిసిందే.ఆంధ్రప్రదేశ్ కలల రాజధాని అమరావతిని శాశ్వత వరద రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం గతంలోనే నిర్ణయం తీసుకుంది. అందుకోసం అమరావతిలో వరద నిర్వహణ పనులకు రూ. 2062 కోట్ల అంచనా వ్యయంతో డిజైన్లకు ఆమోదం తెలిపింది. టీడీపీ మొదటిసారి అధికారంలో ఉన్నప్పుడే ఈ మేరకు అడుగులు పడ్డాయి. అప్పట్లో 100 సంవత్సరాల వర్షపాతాన్ని ప్రామాణికంగా తీసుకుని.. కొండవీటి వాగు, పాల వాగుల వెడల్పు, లోతులను పెంచాలని నిర్ణయించింది. దీనికి అనుగుణంగా మూడు పంపింగ్ స్టేషన్లను కూడా ఏర్పాటు చేయాలని ప్రణాళికలు రచించింది. 2014-19 మధ్య ఉండవల్లి వద్ద మొదటి పంపింగ్ స్టేషన్ నిర్మించారు. తాజాగా ఈ రెండో పంపింగ్ స్టేషన్ నిర్మాణానికి అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏడీసీఎస్) టెండర్లు ఆహ్వానించింది.అమరావతి వరద నివారణ ప్రణాళికలో భాగంగా ఈ రెండో పంపింగ్ స్టేషన్‌ను రూ. 595 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నారు. 8,400 క్యూసెక్కుల సామర్థ్యంతో పనిచేసే ఈ పంపింగ్ స్టేషన్.. ఉండవల్లి పంపింగ్ స్టేషన్ పక్కనే నిర్మిస్తారు. పంపింగ్ స్టేషన్ నిర్మాణంతో పాటు 15 ఏళ్ల నిర్వహణను కూడా గుత్తేదారు సంస్థ చూసుకునేలా నిబంధనలు పొందుపరిచారు. ఈ రెండో పంపింగ్ స్టేషన్‌లో 6 వేల హార్స్‌పవర్ సామర్థ్యం గల.. 13 మోటార్లు ఉండనున్నాయి.అమరావతికి వరద ముప్పు అరికట్టాలంటే ఈ పంపింగ్ స్టేషన్లు కీలకం కానున్నాయి. కొండవీటివాగు అమరావతి మీదుగా ప్రవహించి ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణానదిలో కలుస్తుంది. వర్షాలు కురిసినప్పుడు అమరావతి ఎగువ ప్రాంతాల నుంచి పాలవాగు వంటి ఇతర చిన్న వాగులు.. కొండవీటి వాగులో కలుస్తాయి. అయితే కృష్ణా నదికి వరద లేనప్పుడు.. కొండవీటి వాగులో ఎంత ప్రవాహం వచ్చినా నదిలోకి వెళ్లిపోతుంది. కృష్ణాలో కూడా వరద నీరు భారీగా ఉంటే.. కొండవీటి వాగులోకి వెనక్కి తన్నుతుంది. అప్పుడు వరదలు సంభవిస్తాయి.ఇలా రాజధాని ప్రాంతం వరద ముంపుకు గురికాకుండా.. వరద నివారణ ప్రణాళికను ఏపీసీఆర్‌డీఏ తయారు చేసింది. మిగతా వాగులు, వంకల నుంచి కొండవీటి వాగు వచ్చే వరదను గరిష్ఠంగా 23 వేల క్యూసెక్కులుగా లెక్క గట్టారు. వాటిని కృష్ణా నదిలోకి ఎత్తిపోసేందుకు మూడు పంపింగ్ స్టేషన్లు నిర్మించేందుకు ప్రణాళికలు రచించారు. మొదటి పంపింగ్ స్టేషన్‌ను ఉండవల్లి వద్ద 5,000 క్యూసెక్కుల సామర్థ్యంతో 2019కి ముందే ఏర్పాటు చేశారు. తాజాగా రెండో పంపింగ్ స్టేషన్ నిర్మాణానికి టెండర్లు పిలిచారు.

**మళ్లీ అమరావతి ఉద్యమం**

వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో అమరావతి ఎంతలా నిర్వీర్యం అయిందో తెలుసు. ఇప్పటికీ అప్పటి పరిస్థితులను తలుచుకొని ఆందోళనకు గురవుతున్నారు అమరావతి రైతులు. అందుకే మరోసారి అలాంటి పరిస్థితి రాకుండా చేయాలని సీఎం చంద్రబాబుకు విజ్ఞప్తి చేస్తున్నారు. అమరావతికి చట్టబద్ధత కల్పించి.. ఎవరూ కదిలించలేని స్థితికి చేర్చాలని విన్నవిస్తున్నారు. ఆపై అమరావతిపై వైయస్సార్ కాంగ్రెస్ చేసిన ప్రయోగాల నుంచి విముక్తి కల్పించాలని కూడా కోరుతున్నారు. ఇప్పటివరకు కూటమి ప్రభుత్వంపై సానుకూలంగా ఉన్న అమరావతి రైతులు ఈ విషయంలో మాత్రం.. అవసరం అనుకుంటే ఉద్యమించాలని చూస్తున్నారు. ప్రధాన కారణం నాటి వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిన పరిణామాలే. 2014లో అధికారంలోకి వచ్చింది టిడిపి ప్రభుత్వం నవ్యాంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రి అయ్యారు చంద్రబాబు. ఆ సమయంలో అందరి ఏకాభిప్రాయంతో అమరావతిని రాజధానిగా ఎంపిక చేశారు. అయితే పాలన గాడిలో పెట్టేందుకు దాదాపు ఏడాది పట్టింది. ఎందుకంటే అది విభజిత ఆంధ్రప్రదేశ్ కాబట్టి. ఏపీకి రాజధాని లేదు. ఎక్కడి నుంచి పాలన చేయాలో తెలియదు. అటువంటి సమయంలో పాలనను గాడిలో పెట్టి.. అమరావతి నిర్మాణాన్ని ప్రారంభించారు. ఆపై రాజకీయపరంగా ఎన్నెన్నో ఇబ్బందులు ఎదురయ్యాయి. ఐదేళ్ల పాలనాకాలం ఇట్టే ముగిసిపోయింది. అయితే రాజధానిని ఎంపిక చేసి పనులు ప్రారంభించిన సీఎం చంద్రబాబు దానికి చట్టబద్ధత కల్పించలేకపోయారు. దీంతో తరువాత అధికారంలోకి వచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ అమరావతి తో ఎంతలా ఆడుకోవాలో అంతలా ఆడుకుంది.వైయస్సార్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు రాజధానుల అంశం తెరపైకి వచ్చింది. కేవలం శాసన రాజధానిగా మాత్రమే అమరావతిని పరిమితం చేసింది వైసిపి ప్రభుత్వం. దీంతో అమరావతికి సేకరించిన వేల ఎకరాలను తిరిగి రైతులకు ఇవ్వలేదు. అలాగని మూడు రాజధానులు కట్టలేదు. అయితే ఆర్ 5 జోన్ అంటూ అమరావతి రైతులు ఇచ్చిన భూములను పేదలకు పని చేసేందుకు నిర్ణయించింది కూటమి ప్రభుత్వం. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఉన్న పేదలకు అమరావతిలో ప్లాట్లు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. కానీ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ఈ ఆర్5 జోన్ కేటాయింపులను రద్దు చేయాలని అమరావతి రైతులు కోరుతూ వచ్చారు. కానీ ఇంతవరకు కూటమి ప్రభుత్వం నుంచి చలనం లేదు. దీంతో వైసిపి హయాంలో యాక్టివ్ గా పని చేసిన అమరావతి ఐక్య కార్యాచరణ సమితి మరోసారి క్రియాశీలకం అయింది.

కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని చూస్తోంది.గతంలో చట్టబద్ధత కల్పించి ఉంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అమరావతిని కాదని.. మూడు రాజధానులను అస్సలు తెరపైకి తెచ్చే అవకాశం లేదని నమ్ముతున్నారు అమరావతి రైతులు. అయితే అప్పట్లో ఉన్న పరిస్థితులకు అనుగుణంగా చట్టబద్ధత కాలేదు. కనీసం ఇప్పుడైనా చట్టబద్ధత కల్పిస్తే భవిష్యత్తులో ఇబ్బందులు రావని అమరావతి రైతులు భావిస్తున్నారు. పైగా ఎన్డీఏలో టిడిపి కీలక భాగస్వామి. ఏపీ విషయంలో కేంద్రం ఉదారంగా వ్యవహరిస్తోంది. ఇటువంటి సమయంలో అమరావతికి చట్టబద్ధత కల్పిస్తే చాలా ప్రయోజనం అని అమరావతి రైతులు భావిస్తున్నారు. ఒత్తిడి పెంచేందుకు అమరావతి ఐక్య కార్యాచరణ సమితి రంగంలోకి దిగింది. చూడాలి కూటమి ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో.

# జగన్ ఫ్యూచర్ ప్లాన్ ఏంటీ



వైయస్సార్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్ రెడ్డి భయపడుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా బీహార్ ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత జగన్మోహన్ రెడ్డి పెద్దగా మాట్లాడలేదు. ఆపై తెలంగాణలో సైతం ఆయనకు మింగుడు పడని ఫలితాలు వచ్చాయి. బీహార్లో ఎన్డీఏ కూటమి.. తెలంగాణలో కాంగ్రెస్ కు అనుకూల ఫలితాలు రావడం పై జగన్మోహన్ రెడ్డి ఆందోళనతో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం జగన్మోహన్ రెడ్డి ఏ కూటమిలో కూడా లేరు. జాతీయస్థాయిలో ఎన్డీఏ బలంగా ఉండగా.. ఇండియా కూటమి బలహీనం అవుతోంది. అయితే తక్కువ పార్టీలు ఉన్న ఎన్డీఏ ఎక్కువ బలంతో ఉంది. ఎక్కువ పార్టీలు ఉన్న ఇండియా కూటమి మాత్రం బలహీనంగా ఉంది. అయితే జాతీయస్థాయిలో ఇప్పుడు తెలుగుదేశం క్రియాశీలకంగా ఉంది. అందుకే ఏదో ఒక కూటమిలో చేరాల్సిన అని వార్య పరిస్థితి జగన్మోహన్ రెడ్డిలో ఉంది. అయితే మొన్నటి బీహార్ ఎన్నికలతో తాను ఏ కూటమిలో చేరాలన్న దానిపై ఒక క్లారిటీ కోసం ఎదురు చూస్తూ వచ్చారు జగన్మోహన్ రెడ్డి. మరోవైపు మిత్రుడు కేసీఆర్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ద్వారా పుంజుకుంటారని ఆశించారు. అయితే బీహార్ లో ఎన్డీఏ అధికారంలోకి రావడంతో ఇండియా కూటమి మరింత బలహీనమైంది. తెలంగాణలో కెసిఆర్ పార్టీ ఓడిపోవడంతో ఆప్షన్ లేకుండా పోయిందిరాజకీయంగా ఎటువంటి నిర్ణయం తీసుకునే పరిస్థితుల్లో లేరు జగన్మోహన్ రెడ్డి. ఒకవేళ బీహార్ లోఇండియా కూటమి గెలిచి ఉంటే.. కర్ణాటక కాంగ్రెస్ ద్వారా రాజకీయం నడిపేందుకు జగన్ సిద్ధపడ్డారు. బెంగళూరు నుంచి తనదైన రాజకీయాలు నడిపి జాతీయస్థాయిలో ఇతర పార్టీల మద్దతుతో నెగ్గుకు రావాలని భావించారు. మరోవైపు బీహార్లో తేజస్వి యాదవ్ లాంటి నేతలను కలుపుకొని జాతీయస్థాయిలో సైతం చక్రం తిప్పాలని భావించారు. ఇప్పటికే ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ తో జగన్మోహన్ రెడ్డికి మంచి సంబంధాలు ఉన్నాయి. అలాగే పక్క రాష్ట్రమైన తమిళనాడు సీఎం స్టాలిన్తో సైతం సన్నిహితంగానే గడుపుతూ వచ్చారు. ఒక్క మాటలో చెప్పాలంటే తేజస్వి యాదవ్, అఖిలేష్ యాదవ్, స్టాలిన్, కేటీఆర్, ఒడిస్సాలో నవీన్ పట్నాయక్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ వంటి వారితో జత కలవాలని చూశారు. కానీ ఇప్పుడు బీహార్ ఎన్నికలతో పునరాలోచనలో పడ్డారు.

ఇప్పుడే జాతీయస్థాయిలో పావులు కదిపితే బిజెపి పెద్దల ఆగ్రహానికి గురికాక తప్పదని భయపడుతున్నారు.వాస్తవానికి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబు చేయని ప్రయత్నం అంటూ లేదు. 2019లో టిడిపి దారుణంగా ఓడిపోయింది. కేవలం బిజెపితో కటీఫ్ చెప్పడం వల్లే తమకు ఈ పరిస్థితి ఎదురైందని చంద్రబాబు గుర్తించారు. అందుకు అవసరమైన కార్యాచరణను ప్రారంభించారు. వెంటనే టిడిపి రాజ్యసభ సభ్యులు కూడా బిజెపిలోకి వెళ్లిపోయారు. అదే సమయంలో బిజెపికి కోపం వచ్చి ఎటువంటి పని కూడా చంద్రబాబు చేయలేదు. అయితే చంద్రబాబుతో పోల్చుకుంటే ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి బిజెపికి దగ్గర ఎందుకు చేసిన ప్రయత్నాలు ఏవి వర్కౌట్ కాలేదు. అలాగని అప్పట్లో చంద్రబాబు విషయంలో బిజెపియేతర పార్టీలు సైతం సానుకూలంగా ఉండేవి. ఏపీలో ఉన్న ప్రత్యేక రాజకీయ పరిస్థితుల నడుమ చంద్రబాబు అలా ప్రవర్తించేసరికి వారు కూడా సర్దుబాటు చేసుకున్నారు. అయితే బిజెపికి చంద్రబాబు దగ్గరైనా.. ఏపీలో మాత్రం మిగతా రాజకీయ పక్షాలు అంతర్గతంగా చంద్రబాబు వైపే నిలబడ్డాయి. జగన్మోహన్ రెడ్డిని ఒక్క పార్టీ అంటే ఒక్క పార్టీ కూడా సమర్థించలేదు. ఇప్పుడు అదే చంద్రబాబు ఎన్డీఏ లో ఉన్న.. దాని వ్యతిరేక కూటమి అయిన ఇండియా కూటమికి చెందిన ఏపీ నేతలు ఎవరు చంద్రబాబును వ్యతిరేకించడం లేదు. అలాగని జగన్మోహన్ రెడ్డిని సమర్థించడం లేదు. ఇది ఒక విధంగా జగన్మోహన్ రెడ్డికి సంకట స్థితి అని చెప్పవచ్చు.

# ఇందిరా గాంధీకి ఎమ్మెల్యే నవీన్ యాదవ్ నివాళులు

:జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎర్రగడ్డ డివిజన్ ఆనంద్ నగర్ లోనీ ఉన్న దివంగత భారతదేశపు మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా వారి విగ్రహనికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన జూబ్లీహిల్స్ఎమ్మెల్యే నవీన్ యాదవ్. అనంతరం జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ గారు మాట్లాడుతూ.. భారతదేశ అభ్యున్నతి కోసం ఇందిరాగాంధీ గారు చేసిన అపూర్వ సేవలను జూబ్లీహిల్స్ శాసనసభ్యులు నవీన్ యాదవ్ గారు కొనియాడారు.. దేశ నిర్మాణంలో ఆమె పాత్ర అమోఘమైందని..ప్రజల సంక్షేమమే ఆమె రాజకీయ జీవితం ప్రధాన ధ్యేయమైందని

ఆయన అన్నారు..ఇందిరా గాంధీ నాయకత్వంలో జాతీయ భద్రత బలోపేతం కావడంతో పాటు.. వ్యవసాయ రంగం సహా పలు కీలక రంగాల్లో భారతదేశం స్వావలంబన దిశగా అడుగులు వేసిందని వారు పేర్కొన్నారు..

## వనస్థలిపురం సబ్ రిజిస్ట్రార్ సస్పెన్షన్

## పార్కు స్థలానికి రిజిస్ట్రేషన్ వ్యవహారంలో వేటు

వనస్థలిపురం సబ్ రిజి స్ట్రార్ శివశంకర్ను స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ సస్పెండ్ చేసింది. ఒక పార్కు స్థలానికి రిజిస్ట్రేషన్ చేసిన వ్యవహారంలో వేటు వేసింది. కొన్ని నెలల క్రితమే ఇక్కడ పని చేసిన రాజేశ్ అనే సబ్ రిజిస్ట్రార్ అనిశాకు చిక్కడంతో ఈ స్థానం ఖాళీ అయింది. దీంతో సీనియర్ అసిస్టెంట్ శివశంకర్ కు సబ్ రిజిస్ట్రార్ ఇన్ఛార్జి బాధ్యతలు అప్ప గించారు. హయత్ నగర్ మండలం సాహెబ్ నగర్ రెవెన్యూ గ్రామ పరిధిలోని 200 సర్వే నంబరులో వివాదానికి కారణమైన పార్కు స్థలం ఉంది. ఈ ప్రాంతంలో పూర్వకాలంలో ఉన్న లే అవుట్(అనధికారిక) ఆధారంగా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. పలువురు కోర్టులను ఆశ్రయించి అనుమతులు తీసుకుని రిజిస్ట్రే షన్లు చేయించుకుంటున్నారు. ఇదే క్రమం లోనే పార్కు ఉన్న ప్రాంతానికి కూడా బై నంబరుతో కొందరు రిజిస్ట్రేషన్కు దరఖాస్తు చేయగా సబ్ రిజిస్ట్రార్ డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తిచేశారు. ఈ వ్యవహారంపై స్థానికులు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రిజిస్ట్రేషన్ల శాఖ ఇన్స్పెక్టర్ జనరల్ రాజీవ్ గాంధీ హనుమంతుకు ఫిర్యాదు చేశారు. పార్కు స్థలం రిజిస్ట్రేషన్ విషయంలో విచారణ చేయించగా.. పలు డాక్యుమెంట్లకు ఒకే ప్రాంతం ఫొటోలు చూపించినా రిజిస్ట్రేషన్ పూర్తి చేయడం, పార్కు స్థలం ఉన్నట్లు స్థానికులు పిర్యాదు చేసినా సఖిజిస్ట్రార్ ఉదాసీనంగా వ్యవహరించినట్లు అధికారుల విచారణలో గుర్తించడంతో సస్పెండ్ చేశారు. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో ఇటీ వల అవినీతి నిరోధక శాఖ దాడుల నేప థ్యంలో కార్యాలయాల్లో ఉన్న లోపాలపై ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసినట్లు తెలిసింది. కీలక సంస్కరణలు తీసుకొస్తున్నప్పటికీ అధికా రులు, సిబ్బంది మారకపోవడంపై అస హనం వ్యక్తం చేసినట్లు సమాచారం.

# సౌదీకి బయలదేరిన బాధిత కుటుంబాలు

సౌది అరేబియాలో బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులు వారి దహన సంస్కారాలు చేసేందుకు బయలుదేరి వెళ్ళారు. బస్సు ప్రమాదంలో మృతి చెందిన తమ వారిని చివరిసారిగా చూసేందుకుబరువెక్కిన హృదయంతో శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుండి వెళ్ళారు. మొత్తం 39 మందిని నాంపల్లి హజ్ హౌస్ నుండి రెండు ప్రత్యేక బస్సులో ఎక్కించుకుని శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు వచ్చారు. హైదరాబాద్ - తెలంగాణనుండి వెళ్తున్న 39 మంది మృతి చెందిన తమ వారి దహన సంస్కారాలు చేసి ముక్క, మదీనాలలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తారని ఎమ్మెల్సీ ఫైయిమ్ ఖురేషి అన్నారు. సౌది అరేబీయాలో బస్సు ప్రమాదంలో మృతి చెందడంబాదకరం అని తెలిపారు. ఉమ్రా బయలుదేరిన 39 మంది ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని అన్నారు. వారం రోజుల పాటు వారికి ఏలాంటి ఇబ్బందులు కాకుండా ప్రభుత్వం మాట్లాడనునట్టు తెలిపారు. మృతులకుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుండి ఉమ్రా వెళుతున్న వారిని దగ్గరుండి పంపించారు. ఈ కార్యక్రమంలో హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రో పాషా భయ్యబాని,ఫైయిమ్ ఖురేషి ఎమ్మెల్సీ, ఎంఐఎం ఎమ్మెల్యే మిర్జా రహిమత్ బేగ్ పాల్గొన్నారు.

## విజయవాడలో మావోలు..

## భారీగా ఆయుధాల డంప్ స్వాధీనం

విజయవాడలో మావోల అరెస్టుపై సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. కూలీలుగా చెప్పుకుని వారు పెనమలూరులో ఓ భవనాన్ని అద్దెకు తీసుకున్నట్లు సమాచారం. దీన్ని షెల్టర్ జోన్గా మార్చుకునికార్యక్రమాలు నిర్వహించినట్లు తెలుస్తోంది. ఇవాళ ఆక్టోపస్ స్పెషల్ ఆపరేషన్లో పలు ప్రాంతాల్లో 31 మంది మావోలను అరెస్టు చేశారు. ఆటోనగర్ లో ఏర్పాటుచేసుకున్న డంప్లో ఏకే 47 సహా భారీగా డిటోనేటర్లను స్వాధీనం చేసుకున్నారు.

## దుర్గమ్మను దర్శించుకున్న మంత్రి నిమ్మల

రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు బుధవారం విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆయన తన సతీమణి, కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయంలో జరిగే పవిత్రమైన "పంచ హారతి సేవ"లో సేవా టిక్కెట్టు ద్వారా పాల్గొన్నారు. దర్శనానంతరం, వేద పండితులు మంత్రికి కి వేద ఆశీర్వచనం అందించారు. ఆలయ ఛైర్మన్ . బొర్రా గాంధీ, కార్యనిర్వహణాధికారి . వి.కె. శీనా నాయక్ అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలను అందజేసారు.

## భక్తుడు మెడలో గొలుసు రాబరీ.

### అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉపాధ్యాయ నగర్ లో ఘటన.

### శ్రీకాకుళం కు చెందిన బాధితుడు శ్రీధర్ గా పోలీసులు గుర్తింపు.

నెల్లూరు టౌన్ వైయస్సార్ కాలనీలో ఉంటున్న కుటుంబం తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చింది. దర్శనానంతరం కుటుంబసభ్యులు నెల్లూరుకి పోగా... బళ్లారిలో ని ఓ ప్రైవేట్ కంపెనీలో విధులు నిర్వహిస్తున్న శ్రీధర్రైల్వే స్టేషన్ వెళ్లడానికి బస్టాండ్ సమీపంలో వున్నాడు. శ్రీధర్ ను రాపిడో పేరుతో ఓ వ్యక్తి మాయమాటలు చెబుతూ టూ వీలర్ లో ఉపాధ్యాయ నగర్ ముళ్ళ చెట్లల్లోకి తీసుకెళ్లాడు. అక్కడే మద్యం సేవిస్తున్న మరి కొంతమంది శ్రీధర్ పై దాడి చేసి మెడలోని చైన్ లాక్కున్నారు. శ్రీధర్ కేకలతో స్థానికుల చొరవతో పోలీసులకు సమాచారం అందింది. పోలీసుల రాకతో ఒకరు పట్టుబడగా మరికొందరుపరారయ్యారు. పట్టుబడ్డ వ్యక్తి సమాచారంతో మరో ఐదుగురి కోసం పోలీసులు గాలిస్తున్నారు. శ్రీధర్ ఫిర్యాదుతో మహేష్, వివేక్, జాఫర్, అఖిల్, ప్రభుదాస్, చందు ల పై కేసు నమోదు చేసారు. నిందితులను పట్టుకునేపనిలో ఎస్సై లోకేష్ ఆధ్వర్యంలో గాలింపు చేస్తున్నారు.

# అక్కడ రామాయణ.. ఇక్కడ వారణాసి.. ఏం జరుగుతుందో?



ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఎప్పటికప్పుడు మైథలాజికల్ జోనర్ లో సినిమాలు రూపొందుతుంటాయి. ఇప్పటికే వివిధ సినిమాలు ప్రేక్షకుల ముందుకు రాగా.. ఇప్పుడు మరిన్ని చిత్రాలు చిత్రీకరణ దశలో ఉన్నాయి. ఆయా మూవీల షూటింగ్స్ శరవేగంగా జరుగుతుండగా.. వచ్చే ఏడాది థియేటర్స్ లోకి వచ్చి సందడి చేయనున్నాయి.ఆ సినిమాల్లో రెండు రామాయణ, వారణాసి. ఇతిహాసం రామాయణం ఆధారంగా ప్రతిష్టాత్మకంగా రామాయణ మూవీ నార్త్ లో రూపొందుతోంది. రెండు భాగాల్లో రిలీజ్ కానుంది. అదే సమయంలో సౌత్ లో వారణాసి సినిమా తెరకెక్కుతోంది. ఆ మూవీలో మైథాలజీతోపాటు టైమ్ ట్రావెల్, సైన్స్ ఫిక్స్ టచెస్ కూడా ఉన్నాయని వినికిడి.ఏదేమైనా రామాయణ, వారణాసి.. రెండు భారీ బడ్జెట్ తో రూపొందుతున్న చిత్రాలే.. పాన్ ఇండియా సినిమాలే.. ఇప్పుడు రెండూ షూటింగ్స్ ను జరుపుకుంటున్నాయి. అయితే రెండింటిపై కూడా ఆడియన్స్ లో ఓ రేంజ్ లో అంచనాలు ఉన్నాయి. రీసెంట్ గా రిలీజ్ అయిన గ్లింప్సెస్ తో సినీ ప్రియులు, అభిమానులు హెూప్స్ పెట్టుకున్నారు.అదే సమయంలో ఇప్పుడు కొత్త చర్చ మొదలైంది. రెండు సినిమాలు రిలీజ్ అయ్యాక కంపేరిజన్లు ఉంటాయని అనేక మంది నెటిజన్లు అంచనా వేస్తున్నారు. ఎందుకంటే రామాయణంలోని కొంత అంశాన్ని మన రాజమౌళి వారణాసి మూవీకి గాను తీసుకున్నట్లు ఇప్పటికే గ్లింప్స్ అండ్ రాజమౌళి కామెంట్స్ ద్వారా క్లారిటీ వచ్చేసింది.దీంతో పోలికలు వస్తాయని, ఇది మేకర్స్ కు సవాల్ లాంటిదని అభిప్రాయపడుతున్నారు. అయితే రామాయణ, వారణాసి డైరెక్టర్లు నితీష్ తివారీ, రాజమౌళి.. ఇద్దరూ మంచి టాలెంట్ ఉన్న దర్శకులే. రామాయణ మూవీతో విజువల్ వండర్ ను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు ఇప్పటికే క్లారిటీ వచ్చేసింది. ఆడియన్స్ కు మంచి ఎక్స్పీరియన్స్ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.అదే సమయంలో రాజమౌళి గురించి అందరికీ తెలిసిందే. ఒక్క పద్ధతి.. ఒక ప్లానింగ్.. ఒక విజన్ అనే స్టేట్మెంట్ కరెక్ట్ గా సెట్ అవుతుంది. ఇప్పటికే బాహుబలి సిరీస్ చిత్రాలతోపాటు ఆర్ ఆర్ ఆర్ తో వరల్డ్ వైడ్ గా ఉన్న సినీ ప్రియులను అలరించారు. ఇప్పుడు వారణాసి మూవీతో రాజమౌళి ప్రేక్షకులను నిరాశపరచడనే నమ్మకం అందరికీ ఉంది. కాబట్టి అటు రామాయణ.. ఇటు వారణాసి సినిమాలు రిలీజ్ అయ్యాక ఏం జరుగుతుందో వేచి చూడాలి.



బిగ్ బాస్ తెలుగు స్టార్ మరియు ఫ్యాషన్ ఐకాన్‌గా దివి వద్యా మెరిసింది



వారణాసిలో జరిగిన గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్‌లో ప్రియాంక చోప్రా ట్రెడిషనల్ లుక్‌లో అదరగొట్టింది



# త్రిషపై పుకార్లు..షికార్లకు చెక్ పడే మార్గం!

అందాల త్రిష పెళ్లి వ్యాపారవేత్త వరుణ్ మణియన్ తో కొన్నేళ్ల క్రితమే జరగాలి. అది ప్రేమ వివాహం కావాలి. కానీ అనూహ్యంగా నిశ్చితార్థం తర్వాత మనస్పర్థలు రావడంతో ఆ బంధానికి అక్కడితో ఫుల్ స్టాప్ పెట్టారు. అటుపై త్రిష వృత్తి పరంగా బిజీ అయింది. ప్రేమ, పెళ్లి అనే మాట లేకుండా నటిగా సినిమాలు చేసుకుంటూ ప్రయాణం సాగిస్తోంది. మధ్య మధ్యలో మాత్రం మనసుకు నచ్చిన వాడు దొరికితే తప్పక పెళ్లి చేసుకుంటానని స్టేట్ మెంట్లు ఇస్తోంది.

**ఇలాంటి ప్రచారాలు సహజమే!**

పెళ్లికి తానెంత మాత్రం వ్యతిరేకిని కాదని..అందరిలాగే తనకు పెళ్లి చేసుకోవాలని ఉందని..పిల్లల్ని కనాలని...కుటుంబ జీవితం గడపాలని ఉందని వెల్లడించిన సందర్భాలు చాలా ఉన్నాయి. కానీ తాను అనుకున్నది ఆలస్యమయ్యే సరికి రకరకాల పుకార్లు పుట్టుకొస్తున్నాయి. సెలబ్రిటీ జీవితంలో ఇవన్నీ సహజమే. ఒకరికి దూరమైన తర్వాత మరొకరకు దగ్గర కాకుండా ఉంటారా? మనసుకు నచ్చిన వాడు కుదరకపోతాడా? అనే ప్రచారం సహజంగా జరిగేదే. ఈ నేపథ్యంలో త్రిష పెళ్లిపై మీడియాలో చాలా కాథనాలు వైరల్ అయ్యాయి.

**స్నేహితుడి విషయంలో సీరియస్ గా:**

ప్రముఖంగా ఆస్ట్రేలియాకు చెందిన ఓ బిజినెస్ మ్యాన్ తో తల్లిదండ్రులు పెళ్లి సంబంధం సెట్ చేసారని...త్రిష కూడా గ్రీన్ సిగ్నెల్ ఇచ్చిందనే ప్రచారం ప్రముఖంగా నెట్టింట పెద్ద చర్చకు దారి తీసింది. దీన్ని త్రిష ఖండించింది. అటుపై స్నేహితుడితో దిగిన ఫోటో విషయంలోనూ ఇలాంటి ప్రచారమే తెరపైకి వచ్చింది. స్నేహితుడిని బోయ్ ఫ్రెండ్ గా అంటగట్టి జరిగిన ప్రచారంపై అమ్మడు మాత్రం కాస్త సీరియస్ గానే రియాక్ట్ అయింది. త్రిష రియాక్షన్ తో అవన్నీ కట్టు కథనాలని తేలిపోయింది. అయితే ఈ ఖండన అన్నది తాత్కాలికం మాత్రమే.

**రెండు మార్గాలంటూ సూచన:**

మళ్లీ ఇలాంటి ప్రచారాలు రాక మానవు అన్నది కాదనలేని వాస్తవం. సోషల్ మీడియా యుగంలో రకరకరకాల ప్రచారాలకు ఆస్కారం ఉంది. అందులో పెళ్లి కాని నటీమణుల విషయంలో ఇలాంటి ప్రచారాలు పీక్స్ లో జరుగుతుంటాయి. వీటికి శాశ్వత పరిస్కారంగా నెటి జనులు రెండు మార్గాలు త్రిష ముందు ఉన్నాయంటున్నారు. ఒకటి వీలైనంత త్వరగా పెళ్లి చేసుకోవడం లేదా పెళ్లి చేసుకోనని అధికారికంగా ప్రకటన చేయడం అంటూ త్రిషకు సలహాలు జారీ చేస్తున్నారు. అంత వరకూ త్రిషపై నెట్టింట ఈ రకమైన ప్రచారాలకు ఫుల్ స్టాప్ పడటం కష్టమనే అంటున్నారు. త్రిష వయసు ఇప్పటికే 42 ఏళ్లు అన్న సంగతి తెలిసిందే. ఇక అమ్మడి కెరీర్ సంగతి చూస్తే నటిగా బిజీగా ఉంది. మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటిస్తోన్న %-%విశ్వంభర%-%లో నటిస్తోంది. దీంతో పాటు కొన్ని తమిళ సినిమాలు కూడా కమిట్ అయింది.